





# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 31, మే 2026 | 16 పేజీలు




2లో

## పిఎంజె దోపిడీ కేసులో ప్రధాన సూత్రధారి రిమాండ్

పిటి వారెంట్‌పై తీసుకువచ్చిన కరీంనగర్ పోలీసులు

కస్టడీ కోసం పిటిషన్ దాఖలు



# "హోలోగ్రామ్" మాయ

2లో



## పిడిఎఫ్ "ఎడిట్" మాయాజాలం...!

**గ్రానైట్ ఏజెన్సీల నకిలీ దందా....!**

**ఆ శాఖలకు "మామూలే"...?**

**అనుమతులు లేకున్న.... రవాణా ఆగేది లేదు...!**

**పర్మిషన్ లేదు...క్వారీ మాదే మంత్రి ఫోన్...!**

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గ్రానైట్ అక్రమ దందా అడ్డూ అదుపూ లేకుండా సాగుతోంది... జిల్లాలోని కొన్ని గ్రానైట్, మైనింగ్ క్వారీలకు ఎలాంటి లీగల్ అనుమతులు లేకపోయినా.... యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతూ, రవాణా సాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక వాహనం రోడ్డు ఎక్కాలంటే తప్పనిసరిగా మైనింగ్ శాఖ అనుమతులు, పక్కా పర్మిట్లు ఉండాలనే నిబంధనలు అక్కడ తుంగలో తొక్కుతున్నారనే విమర్శలు లేకపోలేదు.గ్రానైట్ మాఫియా సృష్టిస్తున్న నకిలీ పర్మిట్ల మాయాజాలంతో రోజుకు కేవలం ఒక్క లారీ రవాణాలో సుమారు రూ. 20 వేలు ప్రభుత్వ ఖజానాకు రావలసిన ఆదాయం పక్కదారి పడుతోంది.









**సారు.. ఊళ్లో కరెంట్ పోయింది... శానా సేపాయే.. వినియోగదారుల మొర.. ఫోన్ పెట్టేయ్.. యాళ్ల పాళ్ల లేదా..? అంటూ ట్రాన్స్‌కో ఉద్యోగి ఘరం.. ఘరం..**

**చెల్పూర్‌లో మూడు నెలలుగా అప్రకటిత విద్యుత్ కోతలు..**

**విద్యుత్ సరఫరా లేక ప్రజల ఇక్కట్లు..**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను హుజురాబాద్ ట్రాన్స్‌కో అధికారులు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తూ.. ఒక మేజర్ గ్రామపంచాయితీ పరిధిలోని వినియోగదారులతో ఆటలు ఆడుకుంటున్నారు. ఎన్ని సార్లు విజ్ఞాప్తులు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదు.. ఒక్కమాటలో చెప్పాలంటే రోజుకు ఆ గ్రామంలో ఇక డజన్ సార్లు కరెంటు పోతుంది. 15 రోజులుగా ఒకటి, రెండు, మూడు వార్డులలో రాత్రి వేళల్లో కరెంట్ లేక ప్రజలు ఉక్కపోతతో నరకయాతన పడుతున్న దురదృష్టకర సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయితీలో చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి గ్రామంలో రాత్రి 2.30గంటల వరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఊరువైపున కన్నెత్తి చూసే ట్రాన్స్‌కో ఉద్యోగిలేడు.







# "హోలోగ్రామ్" మాయ...

### పిడిఎఫ్ "ఎడిట్" మాయాజాలం...!
### గ్రానైట్ ఏజెన్సీల నకిలీ దందా....!
### ఆ శాఖలకు "మామూలే"...?
### అనుమతులు లేకున్న.... రవాణా ఆగేది లేదు...!
### పర్మిషన్ లేదు...క్వారీ మాదే మంత్రి ఫోన్...!

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గ్రానైట్ అక్రమ దందా అడ్డూ అదుపూ లేకుండా సాగుతోంది...జిల్లాలోని కొన్ని గ్రానైట్, మైనింగ్ క్వారీలకు ఎలాంటి లీగల్ అనుమతులు లేకపోయినా....యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతూ,రవాణా సాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక వాహనం రోడ్డు ఎక్కాలంటే తప్పనిసరిగా మైనింగ్ శాఖ అనుమతులు, పక్కా పర్మిట్లు ఉండాలనే నిబంధనలు అక్కడ తుంగలో తొక్కుతున్నారనే విమర్శలు లేకపోలేదు.గ్రానైట్ మాఫియా సృష్టిస్తున్న నకిలీ పర్మిట్ల మాయాజాలంతో రోజుకు కేవలం ఒక్క లారీ రవాణాలో సుమారు రూ. 20 వేలు ప్రభుత్వ ఖజానాకు రావలసిన ఆదాయం పక్కదారి పడుతోంది.



### డిజిటల్ దొంగలు...?

సాధారణంగా టెక్నాలజీని దేశాభివృద్ధికి వాడితే, గ్రానైట్ కింగ్‌లు మాత్రం ప్రభుత్వ "ఖజానాకు కన్నం" వేయడానికి వాడుతున్నాట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మైనింగ్ అధికారుల దగ్గరుండే ఒరిజినల్ "హోలోగ్రామ్" లెటర్ హెడ్‌ను ఒక్కసారి సంపాదిస్తే చాలు, ఇక వారికి తిరుగే లేదు.దాన్ని స్మార్ట్‌గా స్కాన్ చేసి, పిడిఎఫ్ ఎడిటింగ్ యాప్స్‌తో డేట్లు, లారీ నెంబర్లు మార్చేస్తూ సరికొత్త నకిలీ పర్మిట్లను పుట్టించేస్తున్నారు. ఇటీవలే పోలీస్ అధికారుల తనిఖీల్లో ఈ అద్భుతమైన "క్రియేటివిటీ" బయటపడింది. ఈ జిమ్మిక్కులతో ఒకే ఒక్క పర్మిట్ ముక్కతో రోజుకు మూడు నుండి నాలుగు సార్లు గ్రానైట్ లోడ్‌ను వేరే ప్రాంతాలకు తరలిస్తూ, ప్రభుత్వ ఖజానాకు భారీ గండి కొడుతూ, అక్రమార్కులు కోట్లు గడిస్తున్నారు.

### రోడ్లు గుల్ల....ప్రాణాలు భల్లా:

నిబంధనల ప్రకారం నిర్దేశించిన బరువు కంటే రెట్టింపు ఓవర్ లోడ్‌తో గ్రానైట్ లారీలు రోడ్డెక్కుతున్నాయి. నకిలీ పత్రాల అండ ఉండటంతో గుండెల నిండా ధైర్యంతో, రోడ్లను ధ్వంసం చేస్తూ దూసుకుపోతున్నాయి. ఓవర్ లోడ్‌తో ఉన్న భారీ వాహనాల ధాటికి రహదారులు అతుకుల బొంతగా మారుతుండగా, సాధారణ ప్రయాణికులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది. గ్రానైట్ బండ రవాణా చేసేటప్పుడు ఎటువంటి సేఫ్టీ నిబంధనలు పాటించకుండా తరలిస్తున్నట్లు తెలుస్తోంది. పర్మిట్లు లేకపోయినా, ఉన్నా అవి నకిలీవని స్పష్టంగా తెలుస్తున్నా "పట్టించుకునే నాథుడే కరువయ్యాడు".

### కాగితాలపై నిబంధనల సింహాలు...?

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక గ్రానైట్ రాయి క్వారీ దాటాలంటే నియమాలు పాటించాల్సి ఉంటుంది. అందులో ప్రధానంగా గనుల శాఖ డీఎంజీ పోర్టల్ ద్వారా ప్రతి వాహనానికి విడిగా ఆన్‌లైన్ పాస్(ట్రాన్సిట్ పాస్) తీసుకోవాలి.వాణిజ్య పన్నుల శాఖ (జీఎస్టీ) నిబంధనల ప్రకారం ఇవే బిల్ జనరేట్ చేయాలి. సీనరేజ్ ఫీజు, జిల్లా ఖనిజ ప్రతిష్టాపన నిధి , నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ కి మొత్తాన్ని ముందే అడ్వాన్స్ చలాన్ చెల్లించాలి.లారీ బరువును మైనింగ్ సర్వర్‌కు లింక్ అయిన వేబ్రిడ్జ్ పైనే కొలవాలి. లీజు సరిహద్దులు దాటకుండా ఏటా డ్రోన్ కెమెరాల ద్వారా సర్వే చేయాలి. రవాణా వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ తప్పనిసరి. ట్విస్ట్ ఏంటంటే ఇన్ని రూల్స్ ఉన్నా, క్షేత్రస్థాయిలో మాత్రం "గ్రానైట్ మాఫియా ఇష్టారాజ్యం" నడుస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### క్వారీ మాదే మంత్రి ఫోన్...!

గ్రానైట్ రాయి అక్రమ రవాణా చేస్తున్న లారీని జిల్లాలోని ఓ అధికారి, పట్టుకున్న సందర్భంలో ఓ ఘటన వెలుగులోకి వచ్చింది..సదరు అధికారి తెలిపిన సమాచారం మేరకు ఇటీవలే ఓ లారీని ఆపిన క్రమంలో సదరు గ్రానైట్ క్వారీకి అనుమతులు కూడా లేవని తెలిసినట్లు చెప్పుకొచ్చారు. కానీ వెను వెంటనే సదరు లారీని వదిలేయాలని ఓ మంత్రి ఫోన్ చేసినట్లు ఆరోపించారు.. అంటే ఏ స్థాయిలో గ్రానైట్ అక్రమాలు జరుగుతున్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు..

### కళ్లున్నా కబోదులు...?

ఈ భారీ అక్రమ దందా వెనుక మైనింగ్, జీఎస్టీ, రవాణా శాఖ అధికారుల పాత్రపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్వారీలకు అనుమతులు లేకున్నా మైనింగ్ ఎలా జరుగు తోంది.. అంతటి భద్రత ఉండే "హోలోగ్రామ్" లేఖలు మాఫియా చేతుల్లోకి ఎలా వెళ్తున్నాయనే ప్రశ్నలు వెలువెత్తుతున్నాయి.. పిడిఎఫ్ ఎడిటింగ్ నకిలీ దందాను టెక్నాలజీ ఉన్న అధికారులు ఎందుకు పట్టుకోలేకపోతున్నారనే విమర్శలు లేకపోలేదు. పర్మిట్లు లేకుండా, తప్పుడు పత్రాలతో రవాణా అవుతున్న గ్రానైట్‌తో ప్రభుత్వానికి రావాల్సిన కోట్లాది రూపాయల టాక్స్ నేడు మాఫియా జేబుల్లోకి వెళ్తున్నట్లు తెలుస్తోంది. అధికారులు కళ్లున్నా కబోదుల్లా ఎందుకు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్లపై ఇష్టారాజ్యంగా ఓవర్ లోడ్‌తో వెళ్తున్న భారీ గ్రానైట్ లారీలను కనీసం చెక్ పోస్టుల వద్ద కూడా ఎందుకు ఆపడం లేదు... ఫిట్‌నెస్, పర్మిట్లు లేని వాహనాలపై రవాణా శాఖకు ఎందుకు అంత "ప్రేమ" కురుస్తోం దనే గుసగుసలు వినిపిస్తున్నాయి.కొన్ని చోట్ల వాహనాల తనిఖీ చెక్ పోస్టుల ను సైతం తీసేసి పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### 3శాఖలు...3పువ్వులు..ఆరు మామూళ్లు...!

ప్రధానంగా గనులు,భూగర్భ శాఖ (మైనింగ్,జియాలజీ), జీఎస్టీ,రవాణా శాఖల (మూడు శాఖల) అధికారులు అక్రమార్కులను "మామూలు"గానే వది లేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా నెట్‌వర్క్‌లా విస్తరించిన గ్రానైట్ మాఫియాపై ప్రభుత్వం,ఉన్నతాధికారులు, దర్యాప్తు సంస్థలు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలనీ ప్రజలు,పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.ప్రభుత్వం ఇకనైనా స్పందిస్తుందా. లేక మాఫియా మాయాజాలానికి లొంగిపోతుందా అనేది వేచి చూడాలి. ఈ విషయంపై వివరణ కోరేందుకు జిల్లా గనులు,భూగర్భ శాఖ అధికారులను ఫోన్ లో సంప్రదించే ప్రయత్నం చేయగా స్పందించలేదు.



## పిఎంజె దోపిడీ కేసులో
# ప్రధాన సూత్రధారి రిమాండ్

### పిటి వారెంట్‌పై తీసుకువచ్చిన కరీంనగర్ పోలీసులు
### కస్టడీ కోసం పిటిషన్ దాఖలు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలో సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెలర్స్ దోపిడీ కేసులో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న సుబోధ్ సింగ్ ను పోలీసులు రిమాండ్ కు తరలించారు. బీహార్ లోని పూర్ణియా జైల్లో ఉన్న సుబోధ్ సింగ్ పై స్థానికంగా కూడా అనేక కేసులు ఉన్నాయి. అక్కడి కేసుల్లో భాగంగా అన్ని కోర్టులలో వీటి వారంట దాతలు చేసిన కరీంనగర్ పోలీసులు గురువారం రాత్రి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసి కరీంనగర్కు తీసుకువచ్చారు. అనంతరం నిందితున్ని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచయ రిమాండ్ విధించడంతో కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. ఇప్పటికే ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారి నుండి ఎలాంటి సమాచారం రాకపోవడంతో పాటు మరికొంతమంది నిందితులు పరారీ లోనే ఉండడం కేసు చిక్కుముడి వీడు ఎందుకు కష్టతరంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రధాన సూత్రధారుడిగా భావించిన నిందితుడిని తీసుకువచ్చిన కరీంనగర్ పోలీసులు శుక్రవారం ఉదయం నిందితున్ని కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. పోలీసుల కస్టడీ పిటిషన్ పై ఇంకా నిర్ణయం వెలువడకపోవడంతో తదుపరి చర్యల కోసం పోలీసులు ప్రయత్నాలు ప్రారంభించారు. కస్టడీకి కోర్టు అనుమతిస్తే సుబోద్ ముఠా సభ్యుల వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. దీనికి తోడు రికవరీ కూడా కాకపోవడం మరికొందరు నిందితులు పట్టుబడకపోవడంతో కస్టడీలోకి కోర్టు అనుమతిస్తే ప్రధాన సూత్రధారి సుబోధ సింగ్ నుండి పూర్తి సమాచారం రాబట్టే అవకాశం ఉంది.

# సారు.. ఊళ్లే కరెంట్ పోయింది...
# శానా సేపాయే.. వినియోగదారుల మొర..

### ఫోన్ పెట్టేయ్.. యాళ్ల పాళ్ల లేదా..?
### అంటూ ట్రాన్స్‌కో ఉద్యోగి ఘరం.. ఘరం..
### చెల్పూర్‌లో మూడు నెలలుగా అప్రకటిత విద్యుత్ కోతలు..
### విద్యుత్ సరఫరా లేక ప్రజల ఇక్కట్లు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను హుజురాబాద్ ట్రాన్స్‌కో అధికారులు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తూ.. ఒక మేజర్ గ్రామపంచాయితీ పరిధిలోని వినియోగదారులతో ఆటలు ఆడుకుంటున్నారు. ఎన్ని సార్లు విజ్ఞాప్తులు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదు.. ఒక్కమాటలో చెప్పాలంటే రోజుకు ఆ గ్రామంలో ఇక డజన్ సార్లు కరెంటు పోతుంది. 15రోజులుగా ఒకటి, రెండు, మూడు వార్డులలో రాత్రి వేళల్లో కరెంట్ లేక ప్రజలు ఉక్కపోతతో నరకయాతన పడుతున్న దురదృష్టకర సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయితీలో చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి గ్రామంలో రాత్రి 2.30గంటల వరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఊరువైపున కన్నెత్తి చూసే ట్రాన్స్‌కో ఉద్యోగిలేడు. విసిగివేసారిపోయిన గ్రామస్తులు అర్థరాత్రి పూట ట్రాన్స్‌కో పై అధికారులకు ఫోన్ చేసి మీ తీరు మార్చకోకపోతే మా ఊరిలోకి వస్తే.. మమ్మిల్ని తరిమికొడుతామని గ్రామస్తులు హెచ్చరించడం. ట్రాన్స్‌కో సిబ్బంది పనితీరుకు అద్దం పడుతుంది. రెండు రోజుల క్రితం గ్రామానికి చెందిన ట్రాన్స్‌కో ఉద్యోగికి గ్రామస్తులు.. అయ్యా సారు.. ఊరిలో కరెంట్ పోయింది.. శానా సేపాయే.. అని విజ్ఞప్తి చేస్తే.. ఆ ఉద్యోగి ఏ మత్తులో ఉన్నాడో ఏమో.. ఫోన్ పెట్టేయ్.. యాళ్ల పాళ్ల లేదా..? అంటూ విద్యుత్ వినియోగదారునిపై ఘరం.. ఘరం అయ్యాడు. ఇంత పెద్ద గ్రామంలో 13వందల విద్యుత్ కనెక్షన్‌లు ఉండగా, నెలకు సుమారు 5లక్షల రూపాయల విద్యుత్ బిల్లుల వసూళ్లు ఉన్న ఈ గ్రామంలో గ్రామానికి 35 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. ఎప్పుడు ఏ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఫ్యూజ్ కొట్టేస్తుందో ఎవరికి తెలియదు. గ్రామ హెల్పర్, లైన్‌మెన్ మొదలుకుని, ఏఈ, ఏడిఈ, డిఈ వరకు ఈ గ్రామాన్ని ఎవరు కన్నెత్తి చూడరు. ఇది ఈ గ్రామ ప్రజల దుస్థితి. 35ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉన్న ఈ గ్రామంలో ప్రభుత్వ ట్రాన్స్‌కో నిబంధనల ప్రకారంగా ఈ గ్రామానికి చెందిన హెల్పర్, లైన్‌మెన్‌లు ఇక్కడే నివాసం ఉండకపోవడంతో, రాత్రి 8గంటల ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో విద్యుత్ ఫీజులు కొట్టిపాడేస్తే.. తిరిగి కనెక్షన్ ఇవ్వడానికి ఉదయం 8గంటల వరకు ఏ దిక్కు ఉండదు. ఇంత పెద్ద మేజర్ గ్రామపంచాయితీలో మే 20వ తేది నుండి 30వ తేది వరకు ఎన్ని రాత్రులలో విద్యుత్ లేకుండా 1,2,3 వార్డుల ప్రజలు రోజులు ఎలా గడిపారో..? అనుభవించిన వినియోగదారులకు తెలుస్తుంది. అయిన విద్యుత్ శాఖ అధికారులలో చీమ కుట్టినంత స్పందన లేకపోవడం గ్రామస్తుల దురదృష్టకరం.



### ప్రతి పనికి ఒక రేటు.. అది విద్యుత్ సిబ్బంది తీరు..

చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీ పరిదిలో 35విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు సంవత్సరాల తరబడి అవి పనిచేస్తున్నాయి. వాటి మెయింటనెన్స్ సరిగ్గా లేక ఎప్పుడు ఎదో ఒక ట్రాన్స్‌ఫార్మర్‌లో అవంతరాలు ఏర్పడి ఆ వార్డు ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. గ్రామంలో ఎదైన కరెంట్ పోల్ పక్కకు జరపాలన్న.. మరో కొత్త పోల్ వేయాలన్న దానికి ఒక రేటు.. కాసారానికి ఒక రేటు.. వైర్ ఒక రేటు.. కొత్త కనెక్షన్‌కు సర్వీస్ వైర్ గుంజాలంటే మరో రేటు.. వసూలు చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేసారు. పైసలు చేతిలో పెడితేనే.. ఆ పని కింది స్థాయి సిబ్బంది ముట్టుకుంటున్నారు. లేకపోతే వదిలిపెడుతున్నారు. చెల్పూర్ గ్రామానికి చెందిన గూడెల్లి రేణుక అనే వితంతువు తన ఇద్దరి పిల్లలతో కూలీ నాలీ చేసుకుంటూ జీవిస్తుంది. దూరదృష్టవశాత్తు మార్చి నెలలో ఆమె ఇంటి సర్వీస్ వైర్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయింది. మూడు మాసాలుగా చేతులెత్తి మొక్కుతున్న, ఎన్ని సార్లు విన్నవించిన ఆ గ్రామ హెల్పర్, మే 30వ తేది వరకు కాలిపోయిన సర్వీస్ వైర్‌ను మార్చలేదంటే గ్రామంలో ట్రాన్స్‌కో సిబ్బంది పనితీరుకు అద్దం పడుతుంది. ఇన్ని ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉన్న ఈ గ్రామంలో విద్యుత్ సమస్యలు ఎప్పుడు అనుకోకుండా తలెత్తుతుంటాయి. ఈ గ్రామంలో పనిచేసే ట్రాన్స్‌కో సిబ్బంది సిద్ధిపేట జిల్లాలో కొందరు, వేరే జిల్లాలో మరికొందరు నివసించడం. గ్రామంలో ఉండకపోవడం వల్ల ఊరి ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. అయిన ట్రాన్స్‌కో సిబ్బంది అధికారులలో ఎలాంటి చలనం లేకపోవడం దూరదృష్టకరం.

### గ్రామ సర్పంచ్ పడరాని పాట్లు..

చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీలో కొన్ని నెలలుగా అప్రకటిత విద్యుత్ కోతలతో అతలాకుతలమవుతున్న గ్రామస్తులు ఇళ్లలో చేదబావులు మంచినీటి కోసం లేక విద్యుత్ మోటర్‌లు, బోర్లపై ఆధారపడ్డారు. మాటిమాటికి కరెంట్ పోతుండడంతో గ్రామంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌కి గ్రామస్తులు ఫోన్ చేసి విద్యుత్ సరఫరా కోసం మొర పెట్టుకుంటున్నారు. సర్పంచ్ మహిళ కావడంతో ఆమె భర్త 10రోజులుగా గ్రామంలో రాత్రి వేళల్లో ఎక్కడ ట్రాన్స్‌ఫార్మర్ ఫీజ్ ఎగిరిపోతే పలువురి సహాకారంతో నిచ్చెన పట్టుకుని వీధులు తీరుగుతూ ప్రయత్నిస్తూ మరమత్తులు చేస్తున్నాడు. ఆ ఫలితం కొద్ది గంటల పాటే నిలుస్తుంది. గ్రామంలో విద్యుత్ సరఫరా తీరుతెన్నులపై గ్రామసర్పంచ్ వంతడుపుల కస్తూరి, హుజురాబాద్ డిఈ లక్ష్మారెడ్డి, ఎడిఈ శ్రీనివాస్, రూరల్ ఏఈ ఎస్ రమేష్‌లకు విజ్ఞప్తి చేసింది. గ్రామంలో మరమ్మత్తులు చేసి నిరంతర విద్యుత్ సరఫరా చేయకపోతే జరగబోయే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ట్రాన్స్‌కో సిఎండి కార్యాలయాన్ని ముట్టడిస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# హుజురాబాద్ సర్కార్ దవాఖానలో.. వైద్యుల నిర్లక్ష్యం.. నవజాత శిశువు మృతి



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

రాష్ట్ర సర్కారు ప్రజాదవాఖానాలను ప్రైవేట్ కార్పోరేట్ ఆసుపత్రులకంటే ధీటుగా కొట్లాది రూపాయలు వెచ్చించి అన్ని విధాల ఆధునీకరిస్తు, ప్రభుత్వ ఆసుపత్రులపై అన్ని వర్గాల ప్రజలకు నమ్మకం కల్గించేలా చేస్తున్నప్పటికి కొంతమంది ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం మూలంగా ఆసుపత్రులలో అనార్థాలు జరుగుతూనే ఉన్నాయి. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సర్కార్ దవాఖానాలో శనివారం తెల్లవారుజామున ఆసుపత్రిలో జన్మించిన నవజాత శిశువు మృత్యువాత పడడం, ఆ ప్రాంతంలో కలకలం రేపింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సైదాపూర్ మండలం రాయికల్ గ్రామానికి చెందిన రమ్య అనే గర్బిణీ ప్రసవం కోసం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేరారు. శుక్రవారం రాత్రి ఆసుపత్రి వైద్యుడు నార్మల్ డెలివరీ చేయకుండా ఆ మహిళకు సిజేరియన్ ఆపరేషన్ నిర్వహించగా, మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవ సమయంలో తల్లి బిడ్డలు ఇద్దరు క్షేమంగానే ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. శనివార ఉదయం నిద్రలేచేసరికి నవజాత శిశువులో ఎలాంటి కదలికలు ఉశ్చవాస, నిశ్వాసాలు లేకపోవడాన్ని గమనించిన తల్లిదండ్రులు ఒక్కసారిగా తీవ్ర ఆందోళనలకు గురై వైద్య సిబ్బందికి సమాచారం అందించారు. శిశువును పరీక్షించిన వైద్యులు అప్పటికి బాబు మృతి చెందినట్లు డాక్టర్లు దృవీకరించారు. రాత్రి అందరి కళ్ల ముందే పడుకున్న పసికందు తెల్లారేసరికి ప్రాణాలు కోల్పోవడంతో బాలుని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ఆక్రందణలు ఆసుపత్రిలో మిన్నంటయి. బాలుని మృతిపై సూపరిండెంట్ డాక్టర్ నారయణరెడ్డి మాట్లాడుతూ డెలివరీ జరిగినప్పుడు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగానే ఉన్నాడని, ఉదయం లేచేసరికి బాలుడు మృతి చెందడానికి గల కచ్చితమైన కారణాలు ఇంక తెలియరాలేదని, ఈ దురదృష్టకర సంఘటనపై పూర్తి స్థాయి అంతర్గత విచారణకు అధేశించామని సూపరిండెంట్ తెలిపారు. ప్రసూతి వార్డులోని సీసీ టివి ఫుటేజ్‌లను నిశితంగా పరిశీలిస్తున్నామని, ఏం జరిగిందనే కోణంలో విచారణ చేస్తున్నామని సూపరిండెంట్ నారయణరెడ్డి వెల్లడించారు. ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్లే జరిగిందా..? ఏదైన ప్రమాదం వల్ల జరిగిందా..? మరేదైన అనారోగ్య అంతర్గత సమస్య తలెత్తిందా..? అన్న కోణంలో ఆసుపత్రి వర్గాలు దర్యాప్తు చేస్తున్నారు. బాలుని తల్లిదండ్రులు, బంధువులు మాత్రం దవాఖాన వైద్యుల నిర్లక్ష్యం మూలంగా తమ బిడ్డ చనిపోయాడాన్ని వారు ఆరోపిస్తున్నారు.

# చిట్టి ఎత్తి నెలలు గడిచిన.. డబ్బు ఇవ్వకపోవడంతో ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ యువకుడు..

## -పరిస్థితి విషమం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



ఆరుగాలం కష్టిస్తూ.. కూలీనాలీ చేసుకుని రూపాయి, రూపాయి పోగు చేసుకుని నమ్మకంతో జమ్మికుంట పట్టణంలోని నరహరిశెట్టి రాకేష్ అనే వ్యక్తి వద్ద 6లక్షల చిట్టి వేసి అవసరాల కోసం చిట్టి ఎత్తుకుని నెలలు గడుస్తున్న సంబంధిత వ్యక్తి చేతులు ఎత్తేయడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. విలాసాగర్ గ్రామానికి చెందిన ఆరుకాల సాయికుమార్ కూలీ పనులు చేసుకుంటూ జమ్మికుంట పట్టణానికి చెందిన నరహరిశెట్టి రాకేష్ వద్ద 6లక్షల రూపాయల చిట్టి వేసాడు. చిట్టి గడువు ముగిసినప్పటికి తనకు రావాల్సిన డబ్బు చెల్లించమంటే తానే తనను బెదిరింపులకు గురిచేస్తున్నాడని, తన వద్ద బంగారం, క్రెడిట్ కార్డులు తీసుకుని ఇవ్వడం లేదని అతనితో ప్రాణభయం ఉందని ఆవేదన గురైన సాయికుమార్ శనివారం పురుగుల మందు తాగుతూ సెల్ఫీ వీడియో తీసుకోవడంతో ఇరుగు, పొరుగువారు చూసి హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. సెల్ఫీ వీడియోలో సాయికుమార్ అమ్మ, నాన్న నన్ను క్షమించండి అంటూ తీసుకున్న వీడియోను సామాజిక మాధ్యమాలలో పెట్టడంతో కుటుంబీకులు, స్నేహితులు తీవ్ర ఆందోళనకు గురై చావుబ్రతుకుల మధ్య సాయికుమార్‌ను హుటాహుటిన ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సంఘటన తెలుసుకున్న జమ్మికుంట పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన జమ్మికుంట మండలంలో తీవ్ర సంచలనం రేపింది.

# పరిహారం చెల్లించే వరకు పనులు చేపట్టవద్దు

## పోతారం భూ నిర్వాసిత రైతులు, పనుల అడ్డగింత

**ముత్తారం, ప్రభాతవార్త:**



పరిహారం చెల్లించే వరకు పనులు చేపట్టవద్దని పోతారం భూనిర్వాసిత రైతులు పనులు శనివారం అడ్డుకున్నారు. విలువైన భూములు కొల్పోతున్న తమకు పరిహారం చెల్లించడంలో అధికారులు నిరక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. పరిహారం చెల్లించకుండానే అధికారులు తమ భూముల్లోకి రావడం ఏంటని ప్రశ్నించారు. గత మడు సంవత్సరాలుగా అధికారుల చుట్టూ తిరిగి పూర్తి స్థాయి నష్టపరిహారం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించేంత వరకు పనులు జరగనివ్వమని పనులను అడ్డుకున్నారు. దీంతో అధికారులు చేసేది ఏమీ లేక వెను దిరిగారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 2026-27 విద్యా సంవత్సరానికి గాను పెద్దపల్లి జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్) పాఠశాలల్లో 1వ తరగతి, 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు జిల్లాకు చెందిన అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు దరఖాస్తు ఫారాలను మే 16 నుండి జూన్ 05 వరకు జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి పొందవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తులను తగిన ధ్రువీకరణ పత్రాలతో (కులం, ఆదాయం, పుట్టిన తేదీ, ఆధార్ కార్డు మొదలైనవి) జతపరిచి జూన్ 06వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు అదే కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

# వరదల ముందే అప్రమత్తం

## రామగుండంలో కాలువల శుద్ధీకరణకు ప్రత్యేక డ్రైవ్

## ఒకటో డివిజన్‌లో మేయర్, అధికారుల క్షేత్రస్థాయి పర్యటన

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**




వర్షాకాలం సమీపిస్తున్న వేళ వరద ముప్పును ముందుగానే అరికట్టేందుకు రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఏళ్ల తరబడి పూడిక పేరుకుపోయిన మురుగునీటి కాలువలను శుభ్రం చేయడంతో పాటు, పొదలు, తుప్పలతో మూసుకుపోయిన వీధులను పునరుద్ధరించే పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె. అరుణశ్రీతో కలిసి ఒకటో డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు.స్థానిక నాయకుడు మడిపెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో అధికారులు పీకే రామయ్య కాలనీతో పాటు పట్టణ ప్రకృతి వనం పరిసర ప్రాంతాలను సందర్శించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీరు నిలిచిపోవడానికి కారణమవుతున్న కాలువల పరిస్థితిని పరిశీలించి, వెంటనే శుద్ధీకరణ చర్యలకు శ్రీకారం చుట్టారు.మేయర్ ఆదేశాల మేరకు జేసీబీలు, చైన్ జేసీబీలు, బ్లేడ్ ట్రాక్టర్లు, బాబ్‌క్యాట్ యంత్రాలు, జెట్టింగ్ మిషన్లు రంగంలోకి దిగి కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించాయి. వీధుల్లో పెరిగిన పొదలు, పిచ్చి చెట్లు, రాకపోకలకు ఆటంకంగా మారిన కొమ్మలను తొలగించడంతో కాలనీలోని పలు ప్రాంతాలు విశాలంగా, పరిశుభ్రంగా మారాయి.ఈ సందర్భంగా మాట్లాడిన మేయర్ మహంకాళి స్వామి, "కాలనీ ఏర్పడిన నాటి నుంచి అనేక కాలువల్లో పూడిక తొలగింపు జరగలేదనే విషయం పరిశీలనలో స్పష్టమైంది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో శుద్ధీకరణ చేపడుతున్నాం. అవసరమైతే మరికొన్ని రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తాం" అని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

# థియేటర్ లో అగ్నిప్రమాదం

## సుమారు 15లక్షల నష్టం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**



నగరంలోని తిరుమల్ నగర్‌లో ఉన్న థియేటర్‌లో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అగ్ని ప్రమాద ఘటన చోటు చేసుకుంది. థియేటర్ లో నిండి పొగలు రావడం గమనించి వాచ్మెన్, చుట్టూపక్కల స్థానికులు గమనించి యజమాని శ్రీనివాస్‌కి సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న శ్రీనివాస్ ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించడంతో ఫైర్ ఇంజిన్ సకాలంలో అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేసింది.అయితే అప్పటికే థియేటర్ లోపల స్క్రీన్ సమీపంలో జరిగిన ఘటన కావడంతో స్క్రీన్ తోపాటు సీట్లు,సౌండ్ సిస్టమ్,ప్రొజెక్టర్ రూమ్ అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు 15 లక్షల నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశామని యజమాని ఫిర్యాదుపై విచారణ జరుపుతున్నామని ఫైర్ అధికారి తెలిపారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన పాస్టర్ కన్నూరి కృపావరం

**రామగిరి ప్రభాత వార్త:**




రామగిరి మండలం ఆదివారంపేట గ్రామానికి చెందిన కన్నూరి కృపావరం గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. గత ఫిబ్రవరి 2న హైదరాబాద్లోని జొరాస్ట్రియన్ క్లబ్ లో గిన్నిస్ బుక్ ప్రతినిధుల ఆధ్వర్యంలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ సమన్వయంతో జరిగిన సంగీత కార్యక్రమంలో 22 దేశాల నుంచి సుమారు 2000 మంది కీబోర్డు సంగీత వాయిద్యకారులు ఏకకాలంలో ప్రదర్శన నిర్వహించారు.అందులో ప్రతిభ కనపరచిన కొంతమందిని గిన్నిస్ వరల్డ్ రికార్డుకు ఎంపిక చేశారు.అందులో రామగిరి మండలం ఆదివారంపేట గ్రామానికి చెందిన కన్నూరి కృపావరం గిన్నీస్ వరల్డ్ రికార్డు సాధించడం ఎంపికవ్వడం విశేషం.ఎంపిక అయిన కన్నూరి కృపావరం కు ఈనెల 29 న హైదరాబాదులోని గచ్చిబౌలిలో గల విక్టరీ ఆడిటోరియంలో జరిగిన "గిన్నిస్ అచీవర్స్ మీట్" కార్యక్రమంలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకుడు అగస్టిన్ దండంగి,గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్,మెడల్ అందజేశారు.

# నేరాల నివారణకు ప్రజల సహకారం అవసరం

## సీఐ రంజిత్ రావు..

## పత్రాలు లేని 20 వాహనాలు స్వాధీనం ..

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

నేరాల నివారణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మార్కండేయ కాలనీలో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆస్తి సంబంధిత నేరాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం ఇతరులకు తెలియజేయవద్దని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.కార్యక్రమం అనంతరం చేపట్టిన వాహనాల తనిఖీల్లో సరైన పత్రాలు లేని 6 నాలుగు చక్రాల వాహనాలు, 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా అవసరమైన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు చంద్రకుమార్,అశోక్ రెడ్డి సర్కిల్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత

**కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లాలోని కెరమెరి మండలం కొఠారి కొత్తగూడ గ్రామానికి జూన్ 1న రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులు విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, గృహ నిర్మాణ శాఖ పిడి ప్రకాష్ రావులతో కలిసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహప్రవేశాలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను చక్కగా అలంకరించాలని, గ్రామస్తులతో సహ పంక్తి భోజనంతో పాటు లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం ఉన్నందున సమావేశ వేదిక వద్ద పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. హెలిప్యాడ్ నుండి గ్రామంలో వచ్చే దారిలో



స్వాగత తోరణాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని, పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులకు ఘనంగా స్వాగతం పలికేలా అధికారులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

– రైతులు ఆందోళన చెందవద్దు

కలెక్టర్ భవేష్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 30, ప్రభాతవార్త:** యాసంగి సీజన్‌కు సంబంధించి మక్కలు, వరి, జొన్నల కొనుగోళ్లు, రవాణా ప్రక్రియలు జిల్లాలో శరవేగంగా కొనసాగుతున్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా భరోసా ఇచ్చారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మొక్కజొన్న, వరి, జొన్నల కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షి స్తున్నారని తెలిపారు.

**మక్కల కొనుగోళ్లలో రికార్డు**

మే 31 నాటికి 1.10 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.2,400 ఉండటంతో రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చారని తెలిపారు. బహిరంగ మార్కెట్లో క్వింటాలుకు రూ.1,700-1,800 మాత్రమే లభిస్తుండగా, ప్రభుత్వ కొనుగోళ్ల ద్వారా రైతులకు అధిక లాభం చేకూరిందన్నారు. రైతుల విజ్ఞప్తి




మేరకు కేంద్రాలకు వచ్చిన ప్రతి గింజను కొనుగోలు చేయడం ద్వారా మే 30 నాటికే 1.61 లక్షల మెట్రిక్ టన్నుల మక్కల కొనుగోలు పూర్తిచేసి రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని కలెక్టర్ వెల్లడించారు.

**వరి కొనుగోళ్లు ముమ్మరం**

జిల్లాలో 1.80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 1.08 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ఇప్పటివరకు 80 నుంచి 85 వేల మెట్రిక్ టన్నుల వరిని గోదాములకు తరలించామని, ప్రస్తుతం రోజుకు 6 నుంచి 7 వేల మెట్రిక్ టన్నుల వరి రవాణా జరుగుతోందన్నారు. మక్కల రవాణా పూర్తయిన తర్వాత అదనపు లారీలు, హమాలీలను వరి రవాణాకు వినియోగించి రోజువారీ సామర్థ్యాన్ని 9 వేల మెట్రిక్ టన్నుల వరకు పెంచుతామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, లోకేశ్వరం తహసిల్దార్ సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల యొక్క.. ప్రజల చేత.. ప్రజల కొరకు ..

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, మే 30, ప్రభాతవార్త**



ప్రజల యొక్క ప్రజల చేత ప్రజల కొరకు ఏర్పడిన ప్రజాస్వామ్యం మన దేశంలో కొనసాగుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాక్ పార్లమెంట్ నిర్వహణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఇతర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా రాజ్యాధికారాన్ని చేపట్టే వారిని ఎన్నుకునే శక్తివంతమైన ఓటు హక్కు ప్రజలకు కల్పించబడిందని తెలిపారు. రాజ్యాంగం దేశాల వారీగా వివిధ రకాలుగా ఉంటుందని, మన దేశంలో అమలులో ఉన్న రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగి ఉన్నామని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి ఒక్కరు చదువుకోవాలని తెలిపారు. విద్య అనేది ఉద్యోగం కోసం మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాలని, జ్ఞానం సంపాదించుకోవాలని, హక్కులు, చట్టాలు తెలుసుకోవాలని, విద్యార్థిని, విద్యార్థులు ఆత్మ రక్షణ విద్య నేర్చుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లల కోసం పడుతున్న కష్టాలు తెలుసుకోవాలని, ఏకాగ్రత, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. మహిళల రక్షణ, పోషణ, స్వావలంబన, సంక్షేమం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. దేశంలో అనేక రకాల మతాలు, కులాలు, విభిన్న సంస్కృతులు ఉన్నప్పటికీ అందరం కలిసి జీవిస్తున్నామని, మనది యువ భారత దేశమని, దేశ భవిష్యత్తు యువతదేనని అన్నారు. భౌగోళికంగా, ఆర్థికంగా మన దేశం పటిష్టంగా ఉందని, దేశ భవిష్యత్తులో విద్య అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉందని తెలిపారు. అక్షరాస్యతలో మంచిర్యాల జిల్లాలో ముందంజలో ఉంచాలని, జిల్లా ప్రజల సంక్షేమం కోసం అధికార యంత్రం సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభను ప్రోత్సహిస్తేనే సమాజాభివృద్ధి..

తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వూట్కూరి అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో 202526 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి విద్యార్థినులు వంద శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ, ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ (ఐసీఐ) కరీంనగర్ ప్రేరణ రీజియన్9 ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన 42 మంది విద్యార్థినులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే విద్యార్థినుల భవిష్యత్ లక్ష్యాలు, వ్యక్తిత్వ వికాసం, మానసిక ధైర్యం వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీఐ రీజియన్9 అధ్యక్షుడు ఇజ్జగిరి శ్రీనివాస్, డాక్టర్ చందా శ్రీనివాస్ రావు, మేరుగు నరేష్, రేపాక లింగమూర్తి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి స్వప్న, ప్రిన్సిపాల్ శ్రీమతి మోతె స్వప్న, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ముస్తాబవుతున్న ఆర్జీ౹

ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు..

అన్ని విభాగాల సమన్వయంపై దృష్టి



**గోదావరిఖని ,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 2న నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక గోదావరి కళా ప్రాంగణం, జీఎం కాలనీ గ్రౌండ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం పలువురు అధికారులు పరిశీలించారు. ఎస్వో టు జీఎం చంద్రశేఖర్, ఏజీఎం (ఈఅండ్ఎం) రామ్మోహన్‌రావు, డీజీఎం (సివిల్) వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు, సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి తదితరులు కార్యక్రమ ప్రాంగణాన్ని సందర్శించి వివిధ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. వేడుకల సందర్భంగా నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు, స్థానిక కళాకారుల ప్రదర్శనలు, ఆహార స్టాల్స్, సాయంత్రం వినోద కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధం, భద్రత తదితర సౌకర్యాలను సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులు పేర్కొన్నారు. ప్రాంగణాన్ని ఆకర్షణీయంగా అలంకరించడంతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నిర్దేశిత గడువులోపు ఏర్పాట్లను పూర్తి చేయాలని సమీక్ష సందర్భంగా సూచించారు.

# స్వచ్ఛ పెద్దపల్లిగా మార్చేందుకు సహకరించండి

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

మురికి కాలువల్లో ప్లాస్టిక్ వేయొద్దని హెచ్చరిక

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



స్వచ్ఛ పెద్దపల్లిగా మార్చేందుకు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య కోరారు. పెద్దపల్లి బస్టాండ్ సమీపంలోని మండల హాస్పిటల్ దగ్గర పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను మున్సిపల్ సిబ్బంది తొలగించగా, మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి ముందున్న మురికి కాలువల్లో ప్లాస్టిక్ వేయొద్దని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని, ప్లాస్టిక్ బాటిల్స్ ప్రతి శుక్రవారం అందజేయాలని కోరారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత మంత్రి శ్రీధర్‌బాబు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ



రాష్ట్ర అభివృద్ధి ప్రదాత మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అని పలువురు నాయకులు అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మూడవ వార్డు కౌన్సిలర్ మొలుగూరి కమల్, దళిత సంఘాల నాయకులు మామిడిపల్లి బాపయ్య, కొంకటి లింగమూర్తి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్, అల్వాల రాజేందర్, కావాటి సతీష్, కాంపల్లి లక్ష్మణ్, కనుకుంట్ల సదానందం, కాంపల్లి చంద్రశకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా రైతులకు, కార్మికులకు మజ్జిగ పంపిణీ

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డుకు వచ్చిన రైతులు, హమాలీలు, కార్మికులకు శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మార్కెట్‌కు వచ్చిన రైతులు, కార్మికులకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో మజ్జిగ పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ఐటీ రంగ విస్తరణ, ఉపాధి అవకాశాల పెంపు కోసం మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న సేవలు అభినంద



నీయమని పేర్కొన్నారు. ఆయన మరింత ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి నవీన్, సింగిల్ విండో డైరెక్టర్ చర్లపల్లి హనుమాన్లు, సునీల్, సాయితేజ, శంకర్, సంతోష్, ఐలమ్మతో పాటు పలువురు రైతులు, హమాలీలు, కార్మికులు పాల్గొన్నారు. సుజిత్ రావు నివాసంలో మంత్రి జన్మదిన వేడుకలు టీపీసీసీ డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు కుతుబుద్దీన్ తో కలిసి కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి, ఏఎంసీ డైరెక్టర్ సంగు గంగాధర్, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్, తిమ్మాపూర్ మాజీ ఉపసర్పంచ్ సల్ల సునీల్, రెడ్డ వెంకటేష్, కూన సాయి తేజ, ముద్ద ప్రశాంత్, ముజ్జు, సమీర్ సర్కార్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

# వరద కాలువ భూమి పరిశీలన

**భూమి కబ్జాకు యత్నించిన వారిపై చర్యలు.**

**ఎస్ ఆర్ ఎస్ పి ఈఈ సురేష్.**



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని ఆత్మనగర్‌రామ లచ్చక్కపేట గ్రామాల శివారులో ఉన్న కబ్జాకు యత్నించిన వరద కాలువ భూమిని ఎస్ఆర్ఎస్పి ఈఈ సురేష్ శనివారం పరిశీలించారు.వరద కాలువ నుండి అక్రమంగా మొరం తరలించి,భూమిని కబ్జాకు యత్నిస్తున్నారని ఈనెల 28న ప్రభాతవార్త లో కథనం రావడంతో పాటు,ఆత్మనగర్ గ్రామస్తులు సంబందిత అధికారులకు పిర్యాదు చేయడంతో కబ్జాకు గురవుతున్న స్థలాన్ని పరిశీలించి,బాద్యులపై చర్యలు రెవెన్యూ అధికారులు చూసుకుంటారని చెప్పి వెళ్లిపోయారు.

# బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు.**

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి ప్రతి కార్యకర్త,అభిమాని సభ్యత్వం పొందేలా కృషి చేస్తూ సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు పిలుపునిచ్చారు.మెట్‌పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో కోరుట్ల నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ లోక బాపు రెడ్డి,జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు పాల్గొన్నారు.ఈసందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ,గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు.ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయం





తో పనిచేసి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని,పార్టీ బలోపేతం, రానున్న కార్యక్రమాలు,ప్రజా సమస్యలపై పార్టీ చేపట్టాల్సిన కార్యాచరణ, కార్యకర్తల పాత్ర,సంస్థాగత నిర్మాణం బలోపేతం చేయడం వంటి అంశాలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువత,మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పార్టీ సభ్యత్వం పొందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.పార్టీ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని,వారి కష్టాన్ని గుర్తిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వేణు గోపాల్‌కు సన్మానం

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :



పంచాయతి రాజ్ ట్రిబ్యునల్ సభ్యునిగా భాస వేణుగోపాల్ యాదవ్ నియామకాన్ని హర్షిస్తూ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ సర్పంచ్, హైకోర్టు న్యాయవాది ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం లింగారెడ్డి మాట్లాడుతూ... భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించినారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి అనుచరునిగా కొనసాగుతూ పలు రాజకీయ కార్యక్రమాలు చేపడుతూ, కాంగ్రెస్ పార్టీలో పార్టీ పదవులు పొంది ప్రస్తుతం ఇట్టి అవకాశం రావడం ముఖ్యమంత్రి చొరవేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు జట్టి లింగం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంతుల వెంకటేష్,తూర్పు రాములు, సీనియర్ రిటైర్డ్ కార్యదర్శులు కుందేళ్ళ మురళి,సుభాష్, మాజీ గ్రామ పంచాయతీ సభ్యులు పుప్పాల శంకర్, స్టేట్ లీగల్ సెల్ సభ్యులు ప్రముఖ న్యాయవాది అల్లాల సత్య నారాయణ, న్యాయవాది దినేష్ కీర్తి, ఏషాల రాజశేఖర్ రెడ్డి, ఖమ్మం నాగరాజు, వెంకటేష్,మైనార్టీ నాయకులు అఫ్రోజ్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :** రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఇట్టి వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఒంకార్ నవీన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి రైసుద్దీన్‌తో పాటు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో



మంత్రి శ్రీధర్ బాబు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఐటీ రంగ అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ఆయన విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంలో ఆయన చూపుతున్న చొరవ ప్రశంసనీయమన్నారు. ప్రజల సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధి, ఆధునిక సాంకేతిక రంగ విస్తరణ కోసం మంత్రి చేస్తున్న సేవలను ప్రజలు ఎప్పటికీ మరువలేరని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మరింత ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుడికందుల అజయ్, మాసుల ప్రవీణ్, రెబ్బాస్ మహేష్, పందిరి రమేష్‌తో పాటు వంశీ, సూరి, నజీమ్, పాసి, కాసిఫ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు.

మెడిసిల్లి అర్బన్, ప్రభాతవార్త :తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ



కార్యాలయంలో శనివారం కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ కోసి జన్మదిన సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపదరావు అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు చేరువై ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వంలో ఉన్న లేకున్నా ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణమే పరిష్కరిస్తూ ప్రజల మనులను పొందుతున్నారు. సంక్షేమం అభివృద్ధి పై దృష్టి సవరిస్తూ అధికారంలో ఉండి వారి తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ బడుగు బలహీన వర్గాల ఆశీస్సుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు అల్లాల సత్య నారాయణ , పట్టణ వైశ్య సంఘం ప్రతినిధి కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంతుల వెంకటేష్, ప్రముఖ న్యాయవాది కీర్తి దినేష్, సీనియర్ రిటైర్డ్ కార్యదర్శులు కుందేళ్ళ మురళి,సుభాష్,పుప్పాల శంకర్, బద్దం అంజిరెడ్డి , ఏషాల రాజ శేఖర్ రెడ్డి, చింతలపేట మల్లేశం మైనార్టీ సీనియర్ నాయకులు అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# పక్షం రోజులైనా కనికరించని ప్రభుత్వం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

నిరసన దీక్ష చేపట్టి దాదాపు పక్షం రోజులైనా కనికరించడం లేదని మండల వి వో ఏ లు శనివారం తమ ఆవేదన వ్యక్తం చేశారు.మండల పరిషత్ ఆవరణలో బతుకమ్మలతో నిరసన చేపట్టారు.ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్లను నెరవేర్చాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు బాలలక్ష్మి, కార్యదర్శి బంగారు అంజలి,కోశాధికారి మహంకాళి ఉమారాణి వివిధ గ్రామాల వివిఏ లు,రాణి, వినోద, దేవేంద్ర, లావణ్య, స్వప్న, రజిత, రాజశ్రీ,అంజలి,వనిత, జ్యోతి, వజ్రవ్వ, సంధ్య, రేణుక, నిర్మల,ఇందిర,సంధ్య,అరుణ,రాజశ్రీ, అనిత ఉన్నారు.

# సిరిసిల్ల వార్త



## సర్కారు బడుల్లో ప్రీప్రైమరీ సందడి

### సిరిసిల్ల మండలంలో ఆరు పాఠశాలలకు ప్రభుత్వ అనుమతిసద్వినియోగం చేసుకోవాలని కోరిన ఎంఈవో శ్రీ దూస రఘుపతి

**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త**

:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడంతో పాటు, పునాది స్థాయి నుంచే చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం కీలక అడుగు వేసింది. 202627 విద్యా సంవత్సరానికి గాను సిరిసిల్ల మండలంలోని ఆరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీప్రైమరీ (ఎల్‌కేజీ, యూకేజీ) తరగతుల నిర్వహణకు ప్రభుత్వం అధికారికంగా అనుమతులు మంజూరు చేసింది. ఈ విషయాన్ని మండల విద్యాధికారి (ఎంఈవో) శ్రీ దూస రఘుపతి ఒక ప్రకటనలో వెల్లడించారు. సిరిసిల్ల మండల పరిధిలోని ఈ క్రింది ఆరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీ ఎస్) ల్లో ఈ విద్యాసంవత్సరం నుంచి ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు ప్రారంభం కానున్నాయి: నెహ్రూ నగర్ ,గోపాల్ నగర్, బి.వై. నగర్ ,వెంకంపేట ,పద్మనగర్, అంబేద్కర్ నగర్ ఈ ప్రీప్రైమరీ తరగతులను ప్రైవేటుకు దీటుగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని ఎంఈవో తెలిపారు. పిల్లలకు బోధించేందుకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులను, ఆంగ్ల మాధ్యమంలో బోధన కోసం ఒక ప్రత్యేక ఇన్‌స్ట్రక్టర్‌ను, అలాగే చిన్నారుల సంరక్షణ చూసుకునేందుకు ఒక ఆయాను ప్రభుత్వం నియమించనుంది. తరగతుల నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన కోసం ఒక్కో పాఠశాలకు రూ.లక్ష చొప్పున ప్రత్యేక గ్రాంట్‌ను ప్రభుత్వం కేటాయించింది ఈ నిధులతో పిల్లలకు వర్క్‌బుక్స్,




యూనిఫామ్స్, ఆకర్షణీయమైన ఆట వస్తువులు, నేలపై వేసే కార్పెట్లు, ప్రత్యేక ఫర్నిచర్, రీడింగ్ చైర్స్ కొనుగోలు చేస్తారు. ఆహ్లాదకరమైన వాతావరణం కోసం తరగతి గది గోడలపై ఆకర్షణీయమైన బొమ్మలను సైతం చిత్రీకరించనున్నారు. బడికి వచ్చే ఈ చిన్నారుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, అందరికీ పాఠశాలలోనే ప్రతిరోజూ పౌష్టిక అల్పాహారం, అలాగే రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించనున్నారు. అత్యాధునిక వసతులు, ఆంగ్ల మాధ్యమ బోధన, ఉచిత భోజన సౌకర్యాలతో ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఎంఈవో రఘుపతి కోరారు. తల్లిదండ్రులు తమ 3 నుంచి 5 సంవత్సరాల వయసున్న పిల్లలను ఈ ఆరు ప్రభుత్వ బడులలో చేర్పించి, ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్పీ మహేష్ బీ గీతే



**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

ముస్తాబాద్ పోలీసు స్టేషన్,పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం జిల్లా ఎస్పీమహేష్ బాబు గీతే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1 సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానమని అన్నారు. మండల వ్యాప్తంగాఏర్పాటు చేసిన101 సీసీ కెమెరాలలో ఆడియో కూడా వినవచ్చని తెలిపారు.ఈ సీసీ కెమెరాలతో నేరరహిత మండలముగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా వినియోగిస్తూ నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.నేరాలకు పాల్పడిన నిందితులను త్వరితగతిన గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడంలో పోలీసు శాఖ ముందంజ వుంటుందని తెలిపారు.గ్రామాల్లో సంచరించే అనుమానస్పధ వ్యక్తుల కదలికలను గుర్తించడం,నేరాలకు పాల్పడిన వ్యక్తులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమములో డీఎస్పి నాగేంద్రచారి,సిఐ నాగేశ్వర్ రావు,ఎస్సై గణేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,ఆత్మ చైర్మన్ రాజిరెడ్డి,చంద్ర శేఖర్ రావు,రాజారాం,శంకర్,సురేందర్ రావు,గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు,స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై పంచాయతీ ఉదాసీన ఇష్టారీతినత

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

అక్రమ నిర్మాణాలపై పంచాయతీ సిబ్బంది ఉదాసీనతగా వ్యవహరిస్తుంది. గంభీరావుపేట మండల కేంద్రంలో ఇష్టారీతిన ఇంటి నిర్మాణాలు జరుగుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం కానరావడం లేదని బాధితులు బహాటంగా ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని దోసల గూడెంకు చెందిన బరిగెల కళ్యాణికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది. ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా రోడ్డుకు ఆనుకొని ఇంటి నిర్మాణం చేపడుతున్నారు. సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం జరిగితే భవిష్యత్తులో నిర్మాణం వెనుక భాగంలో ఉన్న కాలి స్థలాల్లో నిర్మాణాలు చేసుకున్న పక్షంలో ఎలాంటి వాహనాలు వచ్చే అవకాశం ఉండదని, కాలనీకి చెందిన బరిగేల నర్సింలు, పత్తిరి సతీష్ లు గత సంవత్సరం నవంబర్ న పంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేశారు. తమ ఇండ్ల ఆవరణలో ఎలాంటి సేట్ బ్యాగ్ లేకుండా ఇంటి నిర్మాణం జరుగుతుందని, దీనికి ఎలాంటి పర్మిషన్ ఇవ్వరాదని ఫిర్యాదులో ఆక్షేపించారు. పంచాయతీ కార్యదర్శి తనకేమి పట్టనట్లు వ్యవహరించడం




బేస్ మీట్ వరకు నిర్మాణ పనులు జరుగుతుండడంతో సదరు వ్యక్తులు నిర్మాణాన్ని నిలిపివేయవలసిందిగా కార్యదర్శికి మళ్లీ ఫిర్యాదు చేశారు. యధావిధిగా పనులు జరుగుతుండి, పంచాయతీ సిబ్బంది పనితీరుపై బాధితులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు పలుమార్లు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం కానరావడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులకు కక్కుర్తి పడి నిబంధనలకు విరుద్ధంగా గ్రామంలో ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయి అన్న ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు ఇంటి నిర్మాణానిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## చదువుతోనే ఉద్యోగం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**



: స్థానిక నేతాజీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ ఎంపికల్లో కళాశాలకు చెందిన 23 మంది విద్యార్థులు ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీ (ఎంఎన్ సి) ˊలాలాటాక్ష సంస్థకు పోస్టులకు ఎంపికయ్యారు. ప్రస్తుతం డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ అరుదైన అవకాశాన్ని దక్కించుకోవడం విశేషం. ఎంపికైన విద్యార్థులకు సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి, కళాశాల చైర్మన్ జూపెల్లి పృధ్వీధర్ రావు చేతుల మీదుగా ఆఫర్ లెటర్లను, మెడల్స్‌ను అందజేశారు. అనంతరం విద్యార్థులు తమ నియామక పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ, ఎంపికైన వారికి ప్రతిభను బట్టి వార్షిక వేతన ప్యాకేజీ రూ.1.50 లక్షల నుండి రూ.4 లక్షల వరకు ఉంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ డిగ్రీ చదువు పూర్తికాకముందే ఉద్యోగ అవకాశాలు సాధించడం విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమన్నారు. సాధారణంగా అమెరికా, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో చదువుకుంటూనే ఉద్యోగం చేసే సంస్కృతి ఉంటుందని, అలాంటి అరుదైన అవకాశాన్ని సిరిసిల్లలోని నేతాజీ డిగ్రీ కళాశాల విద్యార్థులు అందుకోవడం అభినందనీయమని కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇలాంటి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తమ పిల్లలకు చదువుతో పాటే ఉపాధి మార్గం చూపినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యాన్ని, అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నాయిని జగన్మోహన్ రావు, ప్రిన్సిపల్ రేశం శ్రీకాంత్, లాలాటాక్ష కంపెనీ ప్రతినిధులు, అధ్యాపక బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విఓఏ ల నిరవధిక సమ్మెకు బిజెపి సంఘీభావం

**గంభీరావుపేట, ప్రభాతవార్త**



:సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విఓఏ ల నిరవధిక సమ్మెకు బిజెపి నాయకులు శనివారము సంఘీభావం తెలిపారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు గంభీరావుపేట మండల కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్న విఓఏ ల శిబిరంలో పాల్గొని వారికి మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం ఇప్పటికైనా వారి సమస్యలను వెంటనే పరిష్కరించి, వారికి వేతన భద్రత, ఉద్యోగ భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నర్సింలు, నాయకులు పత్తి స్వామి, సర్వోత్తమ్, డాక్టర్ సత్యనారాయణ, దేవేందర్ యాదవ్, శ్రీనివాస్ చారి, తిరుపతి, దేవ గౌడ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన డీఎస్పీ నాగేంద్రచారి నిఘా నీడలో గూడెం గ్రామము

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**



గూడెం గ్రామములో ఏర్పాటు చేసిన 25 సీసీ కెమెరాలను గ్రామ సర్పంచ్ తాటిపెల్లి శంకర్ ఆధ్వర్యములో శనివారం డిఎస్పీనాగేంద్రచారి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ తాటిపెల్లి శంకర్ మాట్లాడుతూ గూడెం గ్రామాన్ని నేరరహిత గ్రామముగా తీర్చిదిద్దాలంటే సీసీ కెమెరాల ప్రాధాన్యత చాలా వుందని అన్నారు. ఇప్పుడు గూడెం గ్రామాన్ని ఆవరించి 25 సీసీ కెమెరాలు పూర్తిగా నిఘా నీడలో గ్రామము వుందని అన్నారు.నేరాలకు పాల్పడిన నిందితులు వెంటనే పట్టుబడే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమములో గ్రామ వార్డు సభ్యులు కొమ్ము కృష్ణ,షాఢ శ్రీనివాస్,బందేల పర్శరాములు,కస్తూరి అంజయ్య,హరిక,లక్ష్మి, కొమిరే అభిషేక్,సిఐ నాగేశ్వర్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిటీనేని అంజన్ రావు,మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు బోప్ప నర్సయ్య,రత్నాకర్ సాయి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆధునిక వైద్య పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నప్పుడే రోగులకు మెరుగైన చికిత్స

## జగిత్యాలలో ఘనంగా మెడికవర్ వైద్య విజ్ఞాన సదస్సు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

వైద్య రంగంలో రోజురోజుకు విస్తరిస్తున్న ఆధునిక పరిజ్ఞానాన్ని వైద్యులు ఎప్పటికప్పుడు అవగాహన చేసుకొని ఆచరణలో పెట్టినప్పుడే రోగులకు నాణ్యమైన, అత్యాధునిక వైద్య సేవలు అందించగలమని పలువురు వైద్యులు అభిప్రాయపడ్డారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని ఏబి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన వైద్య విజ్ఞాన సదస్సు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు వైద్య నిపుణులు మాట్లాడుతూ వైద్య రంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో కొత్త చికిత్స విధానాలు, శస్త్రచికిత్సా పద్ధతులు, అత్యవసర పరిస్థితుల నిర్వహణపై నిరంతర అధ్యయనం అవసరమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్య సేవలు అందాలంటే వైద్యులు ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం అత్యంత అవసరమని వివరించారు. సదస్సులో ఎముకల వైద్యంలో క్లిష్టమైన కేసుల నిర్వహణ, రక్తనాళాల అత్యవసర సమస్యలు, ప్రసూతి అత్యవసర పరిస్థితుల చికిత్స, వెన్నెముక శస్త్రచికిత్సల్లో వస్తున్న మార్పులు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు అందించే ప్రత్యేక చికిత్సా విధానాలు, వైద్య వృత్తిలో నైతిక విలువల ప్రాధాన్యం వంటి కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు. వైద్య సేవలు కేవలం వృత్తి మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత అని, ప్రతి రోగికి మానవీయ దృక్పథంతో



సేవలు అందించాల్సిన అవసరం ఉందని నిపుణులు స్పష్టం చేశారు. వైద్యులు తమ పరిజ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకుంటూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. ఇలాంటి విజ్ఞాన సదస్సులు వైద్యుల మధ్య అనుభవాల మార్పిడికి, క్లిష్టమైన కేసులపై అవగాహన పెంపొందించడానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి నుంచి ఒక విద్యా ప్రోత్సాహక గుర్తింపు మార్కు మంజూరైంది. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఏపీఐ అధ్యక్షులు డాక్టర్ శంకర్, కార్యదర్శి డాక్టర్ చక్రధర్, ఫాగ్సి అధ్యక్షురాలు డాక్టర్ పద్మిని, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హేమంత్, కార్యదర్శి డాక్టర్ అకుతోట శ్రీనివాస్, మెడికవర్ వైద్యులు, జగిత్యాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వైద్యులు హాజరయ్యారు.

# అగ్నిప్రమాదంలో కాలిపోయిన పామాయిల్ తోట

## -బాధిత రైతును పరామర్శించిన జీవన్ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురై కాలిపోయిన రైతు ఆరే ధర్మన్న పామాయిల్ తోటను మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితుడిని పరామర్శించి, జరిగిన నష్టంపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆలోచనా విధానానికి అనుగుణంగానే రైతులు వరి సాగును తగ్గించి పామాయిల్ తోటల వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లుతున్నారని, ఇలాంటి తరుణంలో నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని స్పష్టం చేశారు. రైతు ధర్మన్న తనకున్న ఎకరం భూమిలో ఎంతో కష్టపడి పామాయిల్ తోటను సాగు చేస్తున్నారని, నాలుగో ఏట కాత వచ్చే సమయానికి అగ్ని ప్రమాదం జరిగి మూడు ఏళ్ల శ్రమ బూడిద కావడం విచారకరమన్నారు. నష్టపోయిన రైతుకు ప్రభుత్వం తక్షణమే లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పామాయిల్ తోటలకు కంపెనీలతో అగ్రిమెంట్ ఎలా ఉంటుందో, అదే విధంగా ప్రభుత్వం డ్రిప్ సౌకర్యంతో పాటు ప్రమాదవశాత్తు పంట నష్టపోతే ఇన్సూరెన్స్ కవరేజీ కల్పించాలని సూచించారు. దీనివల్ల ప్లాంట్ రీప్లేస్‌మెంట్ చేసుకునే అవకాశం రైతుకు కలుగుతుందన్నారు. సంబంధిత హార్టికల్చర్ రెవెన్యూ అధికారులతో మాట్లాడి బాధితుడికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఆరుతడి పంటల సాగును పెంచాలంటే కేవలం మాటలు చెబితే సరిపోదని, రైతులకు తగిన ప్రోత్సాహం అందించాలని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. వరి, మొక్కజొన్నతో పోలిస్తే పప్పు దినుసులు, నూనె గింజల దిగుబడి తక్కువగా ఉంటుందని, అందుకే వీటికి క్వింటాల్‌కు కనీసం 1,000 రూపాయల బోనస్ ఇస్తేనే రైతులు మళ్లింపు సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారుఅదేవిధంగా ఈ ప్రాంతంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని, పంటల రక్షణ కోసం ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో సోలార్ ఫెన్సింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. హిమాచల్ ప్రదేశ్ తరహాలో కోతుల నివారణకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి, స్టెరిలైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రాల్లో యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ తోపులాటలు మానుకొని, రైతాంగ ప్రయోజనాల కోసం సమన్వయంతో పనిచేయాలని ఆయన హితవు పలికారు.

## అంగన్వాడీ కేంద్రాలతో చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాట

కొడిమ్యాల, ప్రభాతవార్త:

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొడిమ్యాల మండలంలోని తిర్మలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పోతారం అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిర్మలాపూర్ సర్పంచ్ అంజయ్య, ఉపసర్పంచ్ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీ విద్య కీలకమని, చిన్నారులను ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా అంగన్వాడీలకు పంపించాలని



సూచించారు. అంగన్వాడీల్లో అందించే పూర్వ ప్రాథమిక విద్య ద్వారా పిల్లల్లో మేధో వికాసం, భాషా నైపుణ్యాలు, సృజనాత్మకత పెంపొందుతాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ విద్య పూర్తి చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరనున్న చిన్నారులకు విద్యారంభ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమ, అంగన్వాడీ టీచర్లు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# బీర్పూర్ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జీలు

**బీర్పూర్ ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మి ్మ నరసింహ స్వామి వారీ దేవస్థానం ను శని వారం జిల్లా ఉన్నత న్యాయమూర్తులు దర్శించుకున్నారు. జగిత్యాల జిల్లా ఇంచార్జి జిల్లా జడ్జి శ్రీమతి సునీత (వారి భర్త శ్రీ మహేందర్ రెడ్డి తో కలిసి), అలాగే జగిత్యాల జిల్లా పీడీఎం కోర్టు జడ్జి శ్రీమతి లావణ్య ఆల యానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది వారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం న్యాయ మూర్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీక రించారు. ఆలయ అర్చకులు వారికి స్వామివారి శేషవస్త్రాలు బహూకరించి,



ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన జూని యర్ అసిస్టెంట్ రఘు, ఆలయ సిబ్బంది వెంక టేష్, రెనోవేషన్ కమిటీ సభ్యులు భీమానాతి లవన్ కుమార్ ఏర్పా ట్లను పర్యవేక్షి ంచారు. బీర్పూర్ మండల సబ్ ఇన్స్పెక్టర్ సబ్బని రాజు ,పాల్గొని పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు.

# జగిత్యాల వార్త

## రంగసాగర్ ప్రగతికి సర్పంచ్ సాగర్ భరోసా..

### -మూతపడిన పాఠశాల పునఃప్రారంభానికి ఉపాధ్యాయులతో ముమ్మర కృషి

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా, బీర్పూర్ మండలం రంగసాగర్ గ్రామంలో మూతబడిన పాఠశాల ప్రారంభానికి ఆ గ్రామ సర్పంచ్ ఉపాధ్యాయులు నిర్విరంగా కృషి చేస్తున్నారు. గ్రామాల్లో విద్యా జ్యోతులు వెలగడమే లక్ష్యంగా, రాబోయే తరాల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ధ్యేయంగా రంగసాగర్ గ్రామ సర్పంచ్ సాగర్ ప్రత్యేక చొరవ చూపుతు, గ్రామంలో అనివార్య కారణాల వల్ల మూతపడిన ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు ఉపాధ్యాయులతో కలిసి ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సర్పంచ్ ఆధ్వర్యంలో పాఠశాల పునఃప్రారంభంపై గ్రామస్తుల్లో అవగాహన కల్పించేందుకు, వారి మద్దతు కూడగట్టేందుకు సర్పంచ్ సాగర్ , ఉపాధ్యాయులు రంగంలోకి దిగారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికీ విద్య అందాలనే తపనతో, ఆయన స్వయంగా ఉపాధ్యాయులతో కలిసి గ్రామస్తులను కలుస్తూ ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ ఉమ్మడి లక్ష ్యం కోసం ఉపాధ్యాయులు వి.అనిల్ , ఎన్.జితేందర్ లు సర్పంచ్ తో కలిసి ప్రభుత్వ పాఠశాల ప్రాధాన్యత గురించి ముమ్మర ప్రచారం చేస్తున్నారు. పాఠశాల ప్రాధాన్యతను, విద్యార్థుల భవిష్యత్తును వివరిస్తూ సర్పంచ్ , ఉపాధ్యాయులు గ్రామ సభ్యులతో జరిపిన చర్చలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేశాయి. "గ్రామ సర్పంచ్ సాగర్ నాయకత్వ పటిమ, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆ గ్రామం పాఠశాల పైన ఉన్న అభిమానం విద్యాభివృద్ధిపై వారికున్న నిబద్ధత నిజంగా అభినందనీయం. ఒక ఊరి ప్రగతి పాఠశాల నుంచే మొదలవుతుందని నమ్మి, వారు చేస్తున్న ఈ ప్రయత్నం చుట్టుపక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది." అని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాగర్ మాట్లాడుతూ, ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందాలన్నదే తమ ఆశయమని, అందుకోసమే ఉపాధ్యాయుల సహకారంతో ఈ పాఠశాలను త్వరలోనే పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఊరి బడిని కాపాడుకోవడానికి గ్రామస్తులంతా ఏకతాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ సాగర్ విశేష కృషి, ఉపాధ్యాయుల పట్టుదల చూస్తుంటే త్వరలోనే రంగసాగర్ ప్రాథమిక పాఠశాల మళ్లీ విద్యార్థుల కిలకిలరావాలతో కళకళలాడటం ఖాయంగా కనిపిస్తోందనీ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## తండ్రిని పోషించని కొడుకులపై ఫిర్యాదు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**జగిత్యాల మండలం శంకులపల్లి గ్రామం శివాజి వాడ కు చెందిన సంఘ వేణి శంకర్( 61)అనే వృద్ధుడు తన కన్న కొడుకులు ఉద్యోగాలు చేసుకుంటూ పోషించడం లేదని, ఇంట్లోంచి వెళ్లి పొమ్మని వేధింపులకు గురి చేస్తున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను



ఆశ్రయించారు. ఈ మేరకు ఆ వృద్ధ తండ్రి సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయం తో శనివారం ఆర్డీవో పి. మధు సూదన్ కు ఫిర్యాదు చేయగా ప్రభుత్వ ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం అ వృద్ధ తండ్రి సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో విలేకరుల కు తన గోడు వినిపించారు. తన పెద్ద కొడుకు లీలాధర్ మగ్గిడి ఎస్టీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుడిగా, చిన్న కొడుకు సూర్యనా రాయణ బ్యాంకు మేనేజర్ గా పని చేస్తూ నన్ను పోషించడం లేదని, వైద్య ఖర్చులు పెట్టక పోగా పెద్ద కొడుకు ఇంట్లోంచి వెళ్లిపొమ్మని వేధింపులకు గురి చేస్తున్నాడని తనకు నెలకు రూ. 10 వేలు చొప్పున ఇద్దరు కొడుకుల నుంచి పోషణ వైద్య ఖర్చులు ఇప్పించాలని కలెక్టర్, ఎస్పీ, ఆర్డీ ఓ,లను కోరారు. వృద్ధుని వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు, వృద్ధుల సంరక్షణ కాన్సిలియేషన్ అధికారులు పి. సి.హన్మంత్ రెడ్డి, గౌరి శెట్టి విశ్వ నాతం, ఎం. డి. యా కూబ్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

# ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి.

### సీసీటీఎన్ఎస్ లో కేసుల వివరాల నమోదులో అలసత్వం వద్దు.

### మాల్ఖానాల క్రమబద్ధీకరణకు ఆదేశం.

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా పోలీస్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధి నిర్వహణ చేపట్టాలని సీపీ గౌస్ ఆలం పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, డిజిటల్ రికార్డుల నిర్వహణ, క్షేత్రస్థాయి భద్రతా చర్యలపై శనివారం ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ కమిషనరేట్ పోలీస్ అధికారులకు సిబ్బందికి వివిధ అంశాలపై సూచనలు చేశారు. ప్రధానంగానేపాలి, ఇతర రాష్ట్రాల కార్మికుల గుర్తింపు వివరాల నమోదు తప్పనిసరి చేయాలన్నారు. కరీంనగర్ పరిధిలో దాదాపు 1000 మంది వరకు నేపాలీలు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని, ప్రస్తుతం వారిలో కేవలం 169 మంది వివరాలు మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి ఇక్కడికి వచ్చి కూలీలుగా, కార్మికులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరి వివరాలను, వారి గుర్తింపు కార్డులతో సహా సంబంధిత పోలీస్ స్టేషన్లలో రికార్డు చేయాలని ఆదేశించారు. యజమానులు సైతం తమ వద్ద పనిచేసే వలస కార్మికుల వివరాలను పోలీసులకు అందించాలని సూచించారు.

**నేర వివరాలు నమోదు తప్పనిసరి**

భవిష్యత్తులో కేసుల పరిశోధన, ట్రాకింగ్, రికార్డుల పరిశీలన అంతా పూర్తిగా సీసీటీఎన్ఎస్ (క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ !! సిస్టం) పైనే ఆధారపడి ఉంటుందని సిపి స్పష్టం చేశారు. అందువల్ల పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే ప్రతి కేసు యొక్క పూర్తి వివరాలను నిర్ణీత గడువులోగా ఎలాంటి ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, ఇందులో ఎలాంటి నిరక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు.

**మాల్ఖానా నిర్వహణలో పారదర్శకత**

రికవరీ, డిపాజిట్ సొత్తు నిర్వహణ పారదర్శకంగా ఉండాలని సూచించారు. ప్రతిపోలీస్ స్టేషన్లలోని మాల్ఖానా (కేసులకు సంబంధించిన స్వాధీనపరుచుకున్న సొత్తు/వస్తువుల గది) నిర్వహణ అత్యంత పారదర్శకంగా, క్రమపద్ధతిలో ఉండాలని సిపి స్పష్టం చేశారు. మాల్ఖానాలోని




ప్రతి వస్తువు రికార్డులలో స్పష్టంగా నమోదు కావాలని, వాటి భద్రత విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో కమిషనరేట్ పరిధిలోని సిసిఆర్బి ఏసిపి శ్రీనివాస్ జి, ఇన్స్పెక్టర్ సరిలాల్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ ,కమిషనరేట్ లోని పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ డీఆర్వోగా స్వామి బాధ్యతల స్వీకరణ

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా నూతన రెవెన్యూ అధికారి (డీఆర్వో)గా జే.స్వామి శనివారం బాధ్యతలు స్వీకరించారు. శనివారం కలెక్టరేట్లోని తన కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలో తహసీల్దార్గా విధులు నిర్వహిస్తున్న స్వామికి ప్రభుత్వం ఇటీవల పదోన్నతి కల్పించింది. ఈ మేరకు కరీంనగర్ జిల్లా డీఆర్వోగా నియమితులైన ఆయన శనివారం అధికారికంగా



బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. జిల్లా అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సమన్వయంతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నూతన డీఆర్వోను కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు కలిసి అభినందించారు. ఏవోతో పాటు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్కు చెందిన పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుగుపడ్డ రవాణా సంస్థ

**ప్రభాతవార్తకు స్పందన**

**తాహసిల్దార్ కృషితో గ్రామ ప్రజల సమస్య పరిష్కారం హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు.•**

*మానకొండూర్, ప్రభాతవార్త :*

ఇటీవల కురిసిన భారీ వర్షం, గాలి బీభత్సవానికి మానకొండూరు మండలంలోని వెల్ది, లక్ష్మీపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పై భారీ చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి నేలమట్టమయ్యాయి. దీంతో నాలుగు రోజులుగా ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. పలు గ్రామ ప్రజల సమస్య పరిష్కారం కోసం ప్రభాతవార్త రెండు రోజులుగా వరుస కథనాలతో మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రభాతవార్త కథనానికి స్పందించిన మానకొండూరు తాహసిల్దార్ కే.విజయ్ కుమార్ వెల్ది గ్రామానికి చేరుకొని ప్రధాన రహదారిపై పడ్డ విద్యుత్ స్తంభాలు భారీ చెట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆర్ అండ్ బి అధికారులకు ప్రజా సమస్యల పరిష్కారం పట్ల పరిష్కరించే విధంగా సేవలు అందించాలని తెలిపినప్పటికీ సంబంధిత ఏఈ నిరక్ష్య సమాధానంతో దాటవేశారు. దీంతో మానకొండూరు తహసిల్దార్ కే. విజయ్ కుమార్ రెండు గ్రామాల ప్రజలతో మాట్లాడి తన సొంత ఖర్చులతో జెసిపి యంత్రం ద్వారా ప్రధాన రహదారిపై సుమారు కిలోమీటర్ పొడవునా పడ్డ భారీ చెట్లు విద్యుత్ స్తంభాలను తొలగించారు. ఐదు రోజులుగా నిలిచిపోయిన రవాణా అధికారుల కృషితో రెండు గ్రామాలకు రవాణా కొనసాగింది. తాహసిల్దార్ విజయ్ కుమార్ సేవల పట్ల పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభాతవార్త కథనాలతో ప్రజల పక్షాన మండలం అధికారులను కదిలించిన ప్రభాతవార్త యజమాన్యానికి పలు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.





## ఘనంగా పోలీస్ అధికారుల పదవీ విరమణ

### ముఖ్య అతిథిగా హాజరైన సిపి గౌస్ ఆలం

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలు అందించి శనివారం పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీస్ అధికారుల సన్మాన కార్యక్రమం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ చేసిన అధికారులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, సమాజ రక్షణలో పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని, తమ జీవితంలో అత్యధిక భాగాన్ని ప్రజల శాంతిభద్రతల కోసం కేటాయించి, ఈరోజు విజయవంతంగా పదవీ విరమణ సాధించడం అభినందనీయమని కొనియాడారు. విధినిర్వహణలో వారు చూపిన ప్రతిభ, క్రమశిక్షణ యువ పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, సంతోషంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు.

పదవీ విరమణ పొందిన వారిలో

డి. రాధాకిషన్ ఏఎస్ఐ,ఎమ్‌డి. అబ్దుల్ ఖదీర్ ఏఆర్ ఎస్ఐ,వి.మల్లా రెడ్డి ఏఎస్ఐ,పి. చంద్రమోళి హెడ్ కానిస్టేబుల్,కె. లచ్చయ్య హెడ్ కానిస్టేబుల్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ ప్రతాప్ రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై సురేందర్ అధికారులు, సిబ్బంది , పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .




## ధాన్యం కొనుగోలులో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం...

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు

*తిమ్మాపూర్, ప్రభాత వార్త*

ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎన్ రామచందర్ రావు విమర్శించారు. కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణుల ప్రశిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు హాజరైన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పంట కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై మండిపడ్డారు. ధాన్యం



కొనుగోలు తో పాటు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలకు పైసలన్నీ కేంద్రమే ఇస్తున్నప్పటికీ, వడ్లను సరిగా కొనుగోలు చేయలేని దౌర్భాగ్యస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. స్వయంగా తానే వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకే "రైతు గోస బీజేపీ భరోసా" పేరుతో యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. అయినా కూడా ఇంకా ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండడంతో అకాల వర్షానికి రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం వద్ద పంట సేకరణ విషయంలో నిర్దిష్ట గణాంకాలు లేవని , మంత్రులే తల తోక లేని సమాధానాలు చెబుతున్నారని , వారి వద్ద ఉన్న లెక్కలన్నీ గందరగోళంగా ఉన్నాయన్నారు. పంట కొనుగోలు చేయకుండా రైతులను గోస పెట్టడం సరికాదన్నారు. అసలు ధాన్యం కొనుగోలు పైసలన్నీ కేంద్రానివా? రాష్ట్రానివా? సమాధానం చెప్పాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుతిలీతాడు మొదలు రవాణా ఖర్చులన్నీ కేంద్రమే ఇస్తోందన్నారు. "వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తి మాత్రమే చేస్తుందని , మధ్యవర్తిత్వం చేసినందుకు కేంద్రం రాష్ట్రానికి కమీషన్ కూడా ఇస్తోందన్నారు. చేతకాని ప్రభుత్వం తో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని , కొనుగోళ్లలో విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలలో యుద్ధ ప్రాతిపదికన మిగిలి ఉన్న ధాన్యంను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని ,. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కొనుగోలను వదిలేసి ఎరువుల గురించి ముందే మాట్లాడుతూ భవిష్యవాణి చెప్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. కొనుగోళ్లలో వైఫల్యం చెందిన రాష్ట్ర ప్రభుత్వం తిరిగి రేపు రాబోయే కాలానికి ఎరువుల విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని బదనం చేయాలని ఆలోచనతో అనవసర వ్యాఖ్యలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితులు యూరియా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం యూరియా కొడత లేకుండా అన్ని ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. రైతులకు యూరియాను సక్రమంగా సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై నెట్టాలని చూస్తే ఖబర్దార్ అని ఆయన హెచ్చరించారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, బోడిగే శోభ, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, తిమ్మాపూర్ బి జెపి పార్టీ మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేణికుంట లో అమ్మ మాట అంగన్వాడీ బాట.

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో శనివారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళి భాగంగా అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించటం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు పిల్లలను అంగన్వాడీ కేంద్రముకు పంపించాలని ఆటపాటలతో విద్య అనేది నేర్పడం జరుగుతుందాని, గర్భవతులకు, బాలింతలకు,పిల్లలకు మంచి పౌష్టికాహారంను అందిస్తున్నారాని తెలిపారు, అమ్మ మాట అంగన్వాడీ బాట ర్యాలీ చేసి పిల్లలకు యూనిఫామ్ పంపిణి చేసి 5+ ప్రైమరీకి వెళ్లే పిల్లలకు విద్యారంభం ఈసీసీ ఎస్ ధ్రువీకరణ పత్రం,అందజేశారు కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు, కనపర్తి చంద్రశేఖర్ తమ్మనవేణి శ్రీనివాస్ యాదవ్ సీడీపీఓ, గోనెల సంపత్, ఉపాధ్యాయులు స్వరూప,రజిత తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు..

**ఇల్లందుకుంట, ప్రభాతవార్త:**

ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఇల్లందకుంట మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి వరకు వివిధ హోదాల్లో బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న ఘనత ఆయనదే అని అన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ మరణాంతరం వారి వారసత్వాన్ని అందిపుచ్చుకొని ప్రజానికానికి అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ విధమైన సమస్యలు, ఇబ్బందులు ఉన్నా వెంటనే స్పందించే నాయకుడు శ్రీధర్ బాబు అని కొనియాడారు. నేడు తెలంగాణలో ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి విశేష కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, ముఖ్యంగా మానిఫెస్టో ఛైర్మన్‌గా తెలంగాణ అన్ని వర్ణాల ప్రజలకు సముచిత గౌరవం ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి రాష్ట్రాన్ని, ప్రజలను అభివృద్ధి వైపు నడిపించేందుకు మానిఫెస్టో తయారు చేసి అందించిన ఘనత దుద్దిళ్ల శ్రీధర్ బాబుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుమల్ల సంపత్, గంగారం మహేష్, పెద్ది శివకుమార్, కొరకండ్ల శ్రీనివాస్, గుత్తికొండ రవికుమార్, మీసా రాజయ్య, జిల్లెల్ల సందీప్ రెడ్డి, మాడుదా తిరుపతిరెడ్డి, బైరెడ్డి కొండారెడ్డి, బండి మల్లయ్య, మర్రి వీరారెడ్డి, మూడేళ్ల రమేష్, బొమ్మ శ్రీనివాస్, కారింగుల రాజేందర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గొడుగు మానస, గూడెపు ఓదెలు, ఆరే రమేష్ రెడ్డి, మారేపల్లి వేణు, గైకోటి రాజు, కేటిక తిరుపతిరెడ్డి, బోగం రాజేందర్, ధంసాని తిరుపతి, దారా నరేష్, మోత్కూరి శ్రీనివాస్, జిల్లెల్ల జలంధర్ రెడ్డి, కోడం శ్రీనివాస్, దాసరి తిరుపతిరెడ్డి, కాశమల్ల సతీష్, కాషమల్ల సాగర్, బొమ్మాడి సతీష్, నేరెళ్ల ఉదయ్, మర్రి సాయి, భోగం భగవత్, అన్నారపు సంతోష్, అనిల్, తెప్ప విజయ్, గాజా సాంబయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# బదిలీపై వెళుతున్న ఏఈఓ ను సన్మానించిన ప్రజాప్రతినిధులు,రైతులు...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

మడిపల్లి గ్రామ ఏఈఓ గా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న ఏఈఓ తోట రాంప్రసాద్ ను శనివారం మడిపల్లి గ్రామంలోని రైతు వేదికలో గ్రామ ప్రజా ప్రతినిధులు నాయకులు రైతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఈఓ రాంప్రసాద్ అనునిత్యం రైతులకు అందుబాటులో ఉండి వారు రైతులకు అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన బదిలీపై వెళ్లడం బాధగా ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమని అన్నారు. ఇదే స్ఫూర్తితో అక్కడి రైతులకు మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమలవెంకటేష్, ఉప సర్పంచ్ శ్రీనాథ్, మాజీ ఉపసర్పంచ్ రామిడి మల్లారెడ్డి, వార్డు సభ్యులు చంద్రమోళి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్ బాబు జన్మదినన సందర్భంగా పేదలకు అన్నదానం...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా జమ్మికుంట శివాలయ ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు చేసి పేద ప్రజలకు మహా అన్నద్నాన చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొలుగు సదయ్య, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొనగంటి రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిని రవీందర్, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, జమ్మికుంట కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ ఇతర అన్ని సెల్స్ నాయకులు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి.....

**మహిళల ఆర్థికాభివృద్ధికి సహకారం అందిస్తాం... ..**

**మున్సిపల్ చైర్మెన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్...**

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉమెన్స్ వీక్ కార్యక్రమం శనివారం జమ్మికుంట పట్టణ సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మెప్మా ఇంచార్జి టి.ఎం.సి. మల్లీశ్వరిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సమాఖ్యలు, ఉత్తమ సంఘాలకు పురస్కారం అందించారు. కొత్త సంఘం ఫార్మేషన్, లోన్ మేళా కార్యక్రమం నిర్వహించగా, 16 సంఘాలకు సంబంధించిన 1కోటి 95లక్షల జంబో చెక్ అందించారు. రానున్న రోజుల్లో మహిళా సంఘాల సభ్యులు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న మేము అందుకు అన్ని విధాల సహకరిస్తామని వారు అన్నారు. అనంతరం సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఆర్ ఎం మదర్, మేనేజర్ రాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొలుగూరి సురేష్, చుంచు రమాదేవి, చందా రాజు, ఫిరోజ్, పాతకాల మోనిక, శ్రీపతి స్వర్ణలత, మంద రాధ, ఎగిత సుజాత, దిడ్డి కోమల, సి.ఎల్.ఆర్పిలు జ్యోతి, మంజుల, పట్టణ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కవిత, గీత, స్వర్ణరేఖ, టి.ఎల్.ఎఫ్.ఆర్పి, ఆర్పిలు, ఓబీలు, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు కొండంత అండ సిఎం సహాయ నిధి

**-- ఏఎంసి చైర్మన్ దొంత సుధాకర్.**

**సైదాపూర్, ప్రభాత వార్త:**

సైదాపూర్ మండలంలోని జాగిరిపల్లి గ్రామానికి చెందిన దొడ్డి వీరస్వామి కి మంజూరైన రూ. 1,75,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఏఎంసి చైర్మన్ దొంత సుధాకర్ తన కార్యాలయంలో లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి వైద్య ఖర్చులకు భరించలేని నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెన్నెంపెల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ రాజిరెడ్డి, పిట్టల రాకేష్, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ వార్త



# జమ్మికుంటలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కేక్, స్వీట్లు పంపిణీ చేశారు. జమ్మికుంట



బొమ్మల గుడి శివాలయంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాకు ఎనలేని సేవలందిస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకి ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలు రానున్న రోజులలో మరెన్నో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఆ భగవంతుని వేడుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, టిపిసిసి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య, దుబ్బమల్లన్న చైర్మన్ ముద్దమల్ల రవి, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు పొనగంటి రవీందర్, పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, కౌన్సిలర్లు ఒగ్గు రమేష్, చందరాజు, పొనగంటి విష్ణు, మాచర్ల రాజు, కుతాడి తిరుపతి, దిడ్డి రాము, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి డైరెక్టర్ మానుపాటి సూర్య పొనగంటి మధు చిన్నింటి నాగేంద్ర పాత ప్రసాద్ పిట్టల రమేష్ బొంగోని వీరన్న శ్రీహరి దేశిని శ్రీనివాస్ కోనారెడ్డి పురెల్లి రాకేష్ ప్రవీణ్ మురళి మారుతి రెడ్డి మైనర్టీ నాయకులు ఎండి సలీం పాషా కిశోర్ పాతకాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు శనివారం హుజురాబాద్ పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అందరి సమక్షంలో కేక్‌ను కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ... మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రిగా రాష్ట్ర ప్రగతిలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, జిల్లా అధికార మాజీ ప్రతినిధి సొల్లు బాబు, మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, పుల్లూరి రాధ, కౌన్సిలర్లు సొల్లు సునీత, భారతి, గోస్కుల రాజ్ కుమార్, బొరగాల మొగిలి, ఇల్లందుల సమ్మయ్య, కో ఆప్షన్ సభ్యులు గొట్టే జమదగ్ని, ఎండి. అలీమ్, నాయకులు సందమల్ల బాబు, ఉప్పు శ్రీనివాస్ పటేల్, మిడిదొడ్డి రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం



భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డిపెద్దపల్లి, ప్రభాతవార్త: ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర నాయకుడు గొట్టెముక్కుల సురేష్ రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ ధాన్యం సేకరణను వెంటనే పూర్తి చేయాలని, చివరి గింజ కొనే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని స్పష్టం చేశారు. బీజేపీ చేపట్టిన రైతు భరోసా యాత్రతో కాంగ్రెస్ నాయకుల్లో వణుకు మొదలైందని, అప్పుడే లారీలను సమకూర్చి ధాన్యం సేకరణ ప్రారంభించారని తెలిపారు. ఇంకా 50 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మగ్గుతోందని, ఇటుకబట్టీల లారీలను సైతం ధాన్యం సేకరణకు వినియోగించాలని సూచించారు. బస్తాలు, దారాలు, సూదులు కేంద్ర ప్రభుత్వమే సమకూరుస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. జిల్లాలో దాదాపు 360 రైసు మిల్లులు ఉండగా, అందులో 70 వరకు డీఫాల్టర్లు ఉన్నారని, వారి వద్ద రూ.700 కోట్ల బకాయిలు ఉన్నాయని సంజీవరెడ్డి వెల్లడించారు. వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశాలున్నా, తిరిగి వారికి ధాన్యం కొనుగోలు అనుమతులు ఇవ్వడం వెనుక ఎమ్మెల్యే, అధికారుల వాటాలు ఉన్నాయని ఆరోపించారు. ధాన్యం తూకంలో మోసం జరుగుతున్నా ఎమ్మెల్యే స్పందించకపోవడం రైతుల పట్ల ఉన్న నిరక్ష్యాన్లికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు పక్కనపెట్టి వెంటనే ధాన్యం కొనుగోలును పూర్తి చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, కందుల శ్రీనివాస్, భూతగడ్డ రాజ్ కుమార్, కాసనగొట్టు విజయ్, రామగిరి అఖిల్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, వెంకట కృష్ణ, రాకేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆత్మబలిదానాలకు ప్రభుత్వానిదే బాధ్యత

బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇంఛార్జీ సలేంద్ర యాదవ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిరక్ష ్య వైఖరి వల్లే రైతులు ఆత్మబలిదానాలకు పాల్పడుతున్నారని, దీనికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలంగాణ రాష్ట్రసేన పెద్దపల్లి జిల్లా ఇంఛార్జీ సలేంద్ర యాదవ్ తీవ్రంగా హెచ్చరించారు. శనివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ, అన్నదాతల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత అమానవీయమని మండిపడ్డారు. రైతులు ఎంతో శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి వేచి చూస్తున్నారని, అక్కడ వారికి కనీస వసతులు కూడా లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తేమ, తాలు పేరుతో అధికారులు చేస్తున్న కొర్రీల వల్ల రైతులు గిట్టుబాటు ధరను కోల్పోతున్నారని, బయట దళారులకు అమ్ముకుంటే మద్దతు ధర రాక నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో గోనె సంచులు, లారీల ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. అకాల వర్షాలతో కల్లాల్లో ఉన్న ధాన్యం కొట్టుకుపోతుంటే రైతుల కన్నీళ్లు ఆగడం లేదని, పెట్టుబడుల కోసం చేసిన అప్పులు తీర్చలేక రైతులు ప్రాణాలు తీసుకుంటున్నా ప్రభుత్వానికి సోయి లేకుండా పోయిందని సలేంద్ర యాదవ్ విమర్శించారు. రైతన్న ప్రాణాలకు, వారి కష్టానికి విలువ ఇచ్చేలా తక్షణమే వరి, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొల్లం భూమేష్, చిట్టిమల్ల హనుమాన్లు, కల్వల రవీందర్, కళ్ళ తిరుపతి, అంబాల మహేష్, గడ్డం నరసింహులు, బుడిగె మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ రంగ ప్రగతికి శ్రీధర్ బాబు కృషి అభినందనీయం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు..

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఐటీ రంగ అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ్ రమణారావు అన్నారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించడంతో పాటు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం విజయ్ రమణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణకు ఐటీ, పారిశ్రామిక రంగాల్లో కొత్త అవకాశాలు తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని పరిశ్రమలు, సంస్థలను తీసుకువచ్చి ప్రాంతీయ అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ, దుద్దిళ్ల శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తూ శ్రీధర్ బాబు ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మంత్రి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, సాయిరి మహేందర్, దణ్నాయక్ దామోదర్‌రావు, పన్నాల రామన్న, అమీరిశెట్టి రాజలింగం, కల్లేపల్లి జానీ, శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**ఓదెల, ప్రభాతవార్త:** పెద్దపెల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన, అనంతరం భక్తులకు సీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు, పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓదెల మల్లన్న ఆశీస్సులతో



మంత్రి శ్రీధర్ బాబు ఆయురా రోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చైర్మన్‌గా వ్యవహరించిన శ్రీధర్ బాబు, తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చడంలో కీలక పాత్ర పోషించారని అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల అశోక్, సురేష్ , శ్రీను, రమేష్ , రవి తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 57 వ జన్మదిన వేడుకలు మొట్లపల్లి సర్పంచ్ తుల మనోహర్ రావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు గ్రామంలో ఉన్న రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఉపాధి హామీలకు మజ్జిగ, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ తుల మనోహర్ రావు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు రాబోవు రోజుల్లో ఉన్నంత పదవులు చేపట్టి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధూప దీప నైవేద్యం రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ, ఉప సర్పంచ్ బొమ్మల సుమలత సదయ్య వార్డు సభ్యులు బెజ్జాల సంపత్, దొమ్మటి పోచాలు, సముద్రాల వసంత రాజేశం, గాదర్ల శారద మొండయ్య, బెజ్జాల మానస రవి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో శనివారం బస్టాండ్ ఆవరణంలో మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్, మాజీ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కోరేపు సంపత్ ఆధ్వర్యంలో మన ప్రియతమ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాసనసభ వ్యవరల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను జూలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్బాపూర్ గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీధర్ బాబు పేద ప్రజల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల సంక్షేమం కోసం కష్టపడే శ్రామికుడు ఐటీ రంగాన్ని పెంపొందించి ఈరోజు నిరుద్యోగులైన యువతీ, యువకులకు ఐటి ద్వారా ఎన్నో ఉద్యోగాలు కల్పిస్తున్న మహా నాయకులు శ్రీధర్ బాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మల్లారపు సంతోష్, అమరగాని లింగయ్య గౌడ్, శాతాల్ల కాంతయ్య, చిదురి శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, ముమ్మాడి రవి, పల్నాటి రవి, ఆవుల సంతోష్ యాదవ్, గుండా సాగర్, కొట్టే సంజీవ్, దేవి లక్ష్మీ ౣ నరసయ్య, సంకేండ్ల చంద్రయ్య, చెరుకు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబంతో ఆనందంగా జీవితం కొనసాగించాలి

సీపీ అంబర్ కిషోర్ ఝా

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన ఎస్సై వేణుగోపాల్ కు పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆయనను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడుపుతూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల చొప్పదండికి జాతీయ అవార్డు

**చొప్పదండి, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల, చొప్పదండి మరో ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి గుర్తింపును సాధించింది. టొఫెల్..స్కూల్ ఛాలెంజ్ లో భాగంగా టొబాకో ఫ్రీ జనరేషన్ 2025 పోటీలలో పాఠశాల కన్సొలేషన్ అవార్డును కైవసం చేసుకుంది. పొగాకు రహిత సమాజ నిర్మాణం, యువతలో ఆరోగ్య అవగాహన పెంపొందించడం, పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై చైతన్యం కల్పించడం లక్ష్యంగా నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పోటీలో దేశవ్యాప్తంగా అనేక పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ పోటీలో పాఠశాల విద్యార్థినులు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, పోస్టర్ ప్రదర్శనలు, ప్రతిజ్ఞ



కార్యక్రమాలు మరియు సమాజంలో పొగాకు వ్యతిరేక ప్రచార కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకుని ఈ పురస్కారానికి ఎంపికయ్యాయి. ఈ కన్సొలేషన్ అవార్డును స్వీకరించేందుకు పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్, యామ తిరుపతి గారు, స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్) న్యూఢిల్లీకి వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు. న్యూఢిల్లీలోని నోవాటెల్ హోటల్లో నిర్వహించిన జాతీయ స్థాయి అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో పాఠశాల ఈ అవార్డును ఘనంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ అవార్డు పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి కృషికి లభించిన గుర్తింపని తెలిపారు. విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన జీవన విధానాలపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాల భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తుందని పేర్కొన్నారు. "పొగాకు రహిత తరం నిర్మాణం – ఆరోగ్యవంతమైన భారతదేశానికి పునాది" అనే సందేశంతో పాఠశాల తన సామాజిక బాధ్యతను మరింత సమర్థవంతంగా కొనసాగించేందుకు కట్టుబడి ఉందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

# క్రైస్తవ మతంలోకి మారిన వారికి ఎస్సీ హోదా వర్తించదు

### సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

### రాష్ట్ర ఎస్ సి పోరాట సంఘం

**చొప్పదండి,ప్రభాతవార్త:**

ఎస్సీ కులాల నుండి క్రైస్తవ మతంలోకి మారిన వారికి ఎస్సీ హోదా వర్తించదు, అదే విధంగా అట్రాసిటీ చట్టం వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎస్ సి హక్కుల పోరాట సంఘం స్వాగతిస్తున్నది. అదేవిధంగా ఆర్టికల్ 341, 1950 రాష్ట్రపతి ఉత్తర్వుల ఆధారంగా తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను అమలు చేస్తూ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీ కులాల వారికి తక్షణమే ఎస్సీ రిజర్వేషన్ సర్టిఫికెట్ ను రద్దుచేసి వారందరినీ బీసీసీ రిజర్వేషన్ కు చెందిన వారిగా గుర్తించాలని రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేస్తున్నది. ఒకవేళ ఎస్సీ కులాల నుండి క్రైస్తవ మతంలోకి మారినప్పటికీ కూడా ఎస్సి రిజర్వేషన్ ను రద్దు చేసుకోకుండా బీసీసీగా నమోదు చేసుకోకుండా అక్రమంగా కావాలని ఉద్దేశపూర్వకంగా ఎస్సీ రిజర్వేషన్ పొందుతున్న వారందరిపై తక్షణమే వారి ఎస్సీ హోదా రద్దుచేసి అట్రాసిటీ కేసులు పెట్టాల్సిందిగా ఈ ఎస్ సి హక్కుల పోరాట సంఘం డిమాండ్ చేస్తున్నది. అంతేకాదు ఆయా రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో గత కొన్ని ఏళ్ల నుండి దళిత క్రైస్తవ పేరుతో కొన్ని సంఘాలు ఏర్పడడం అదేవిధంగా దళిత క్రైస్తవుల పేరుతో సమావేశాలు పెట్టబడుతున్నాయి. ఇలాంటి సమావేశాలకు సంఘాలకు పూనుకుంటున్న వారందరిపై ఆయా సమావేశాలకు హాజరవుతున్న వారందరి పై చట్టప్రకారం విచారణ జరిపి



అందులో ఎవరైతే ఎస్సీలుగా చలామణి అక్రమంగా అవుతున్నారో వారి యొక్క ఎస్సీ హోదా కూడా రద్దుచేసి వారందరిపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఈ ఎస్ సి హక్కుల పోరాట సంఘం సమావేశం డిమాండ్ చేస్తున్నాము. ఎస్సీ కులాల నుండి క్రైస్తవ మతంలోకి మారినప్పటికీ అలాంటి వారికి ఎస్సీ హోదా రద్దు చేయబడి బీసీసీ గా గుర్తించబడతారని, రాజ్యాంగం స్పష్టంగా చెప్పినప్పటికీ క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీలను గుర్తించే విధానం అత్యంత లోపభూయిష్టంగా ఉండడం చేత మరోవైపు 1976 రాజ్యాంగం 42 వ సవరణ లో చేర్చబడిన సెక్యులర్ అనే పదం వల్ల కూడా ఈ మతం మారిన వారిని గుర్తించడం కష్టతరంగా మారింది. గుర్తించాల్సిన అధికారులు సైతం సరైన నిర్ణయం తీసుకోలేక దొంగలకే తాళాలు అప్పజెప్పాల్సిన పరిస్థితి. కాబట్టి ఈ సెక్యులర్ విధానంలో మత స్వేచ్ఛను కల్పించిన విధానంలో కొన్ని నూతన విధివిధానాలు చేయాల్సిన అవసరం ఉందని ఈ లీది హక్కుల పోరాట సంఘం సమావేశం భావిస్తున్నది. సెక్యులర్ విధానాన్ని అడ్డుపెట్టుకొని మతం మారినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే అక్రమంగా ఎస్సీ రిజర్వేషన్ ను పొందుతూ నిజమైన దళితులకు అన్యాయం చేస్తున్నారు. ఇంకా చట్టాల్లో ఈ లొసుగులు ఇలాగే కొనసాగితే యావత్ దేశంలో నిజమైన దళితులు మరింత అనగదొక్కబడి కిందికి దిగజారిపోయే ప్రమాదం పొంచి ఉన్నది. ఈ దేశంలో ఎస్సీ కులాలు ఎస్సీ ఉపకులాల యొక్క చరిత్ర అద్భుతమైనది, అమోఘమైనది నాటి వ్యవస్థలో ఉన్న కొందరు దోపిడి దారుల వల్ల ఈ దేశంలో ఎస్సీ కులాలు అంటరానివిగా మారిన మాట వాస్తవం. కానీ హిందూ సనాతన ధర్మంలో ఎస్సీ కులాల ప్రజల ఆచార సంప్రదాయాలు చాలా గొప్పవి. తరతరాలుగా ఎన్నో కష్టాలు నష్టాలు అవమానాలు అపజయాలు ఎదురైనప్పటికీ ఈ దేశానికి ఈ ధర్మానికి వెన్నుముకగా నిలబడిన వ్యవస్థ ఎస్సీ సామాజిక వర్గం. అందుకే నిజమైన దళితులను వారి హక్కులను ఆచార సంప్రదాయాలను రక్షించే క్రమంలో సెక్యులర్ మరియు మత స్వేచ్ఛ లాంటి చట్టాల్లో మార్పులు చేర్పులతో అందరికీ ఒకేలా కాకుండా ఎస్సీ రిజర్వేషన్ ను దృష్టిలో పెట్టుకుని నూతన విధానాలను రూపొందించాల్సిన అవసరం అత్యంత ఆవశ్యకమని ఎస్ సి హక్కుల పోరాట సంఘం సమావేశం వేదిక భావిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో సభా అధ్యక్షులు దావు సంతోష్ కుమార్ ఎస్ సి పోరాట సంఘము రాష్ట్రఅధ్యక్షులు మారేడు మోహన్, డాక్టర్ వంశ తిలక్, దొంతు మల్ల రాంబాబు, లక్ష్మినారాయణ, లక్ష్మణ్, కన్నం శంకర్, సంబోజి సునీల్ పాముల రమణ తో పాటు కార్యక్రమంలో 100 మంది రౌండ్ టేబుల్ సమావేశం లో పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి పొందుతూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

**చొప్పదండి,ప్రభాతవార్త:**

మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకుంటూ స్వయం ఉపాధి పొందుతూ ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలని చొప్పదండి మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య కోరారు. ఈ మేరకు శనివారం చొప్పదండి పురపాలక సంఘంలో చొప్పదండి పట్టణంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ స్వరూప రాణి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ కె నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమళ్ళ మానస గంగయ్యలా ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 10 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు ఒక కోటి పది లక్షల చెక్కు, పి ఎం ఎఫ్ ఎం ఈ ప్రొసీడింగ్ అందజేశారు. పట్టణంలో నీ ఉత్తమ స్వయం సహాయక మహిళ సంఘాలను, ఉత్తమ ఏరియా



లెవెల్ ఫెడరేషన్ లను, ఉత్తమ టౌన్ లెవెల్ ఫెడరేషన్ లను గుర్తించి వారిని సన్మానించారు. అనంతరం ఉత్తమ ఓబి లకు, ఉత్తమ ఆర్పి లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బర్తన్ బ్యాంకు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని లబ్ధి పొందాలని కోరారు. మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ స్వరూప రాణి మాట్లాడుతూ సంఘాలు సక్రమమైన సమావేశాలు పొదుపు నిర్వహించుకోవడం వలన, సంఘాల్లో ఉన్నటువంటి మహిళలు వివిధ రంగాల్లో నైపుణ్యాన్ని ఏర్పరచుకొని తద్వారా ఆర్థికంగా ఎదుగుటకు చిన్నచిన్న వ్యాపారం నుంచి మొదలు పెద్ద వ్యాపారాల వరకు అభివృద్ధి చెందుటకు బ్యాంకులో లోన్లు సక్రమంగా చెల్లించాలని, ప్రభుత్వ పథకాలను, మున్సిపల్ లో ప్రారంభించబడిన బర్తన్ బ్యాంకు ను సద్వినియోగపర్చుకోవాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మొత్తం రాజేశ్వరి తిరుపతి, కొత్త సుమలత గంగారెడ్డి, వడ్లూరి అనూష శ్యామ్ సుందర్, మెప్మా డీఎంసీ శ్రీవాణి, టిఎంసి అనిత, మెప్మా ఆర్పీలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త



# డ్రైనేజీ దుర్గంధం తొలగించిన కౌన్సిలర్

**చొప్పదండి,ప్రభాతవార్త:**



పట్టణంలో ని ఆరో వార్డు పరిధిలోని గ్రంథాలయం ప్రాంతంలో డ్రైనేజీ మొక్కలతో, కలుపు మొక్కలతో నిండిపోయి మురుగు నీరు నిలిచిపోయి ప్రజలకు దుర్గంధం కంపు కొడుతున్న పరిస్థితి ని వార్డు కౌన్సిలర్ ఓలుగోతుల సురేష్ దృష్టిలోకి వార్డు ప్రజలు తీసుకెళ్లగా వెంటనే స్పందించిన కౌన్సిలర్ సురేష్ కమిషనర్ తో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన మున్సిపల్ సిబ్బంది తో జేసీబీ ద్వారా తొలగించారు. చెప్పగానే వెంటనే స్పందించిన కౌన్సిలర్ సురేష్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సైగా పదోన్నతి పొందిన మల్లేశం

**గంగాధర,ప్రభాత వార్త :**



గంగాధర పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ మొగిలి మల్లేశం కు ఎస్సైగా పదోన్నతి పొంది సిరిసిల్లకు బదిలీ అయ్యారు ఎస్సై వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కారం చేశారు పోలీస్ సిబ్బంది మల్లేశం లో చూపిన నిబద్ధతను ప్రశంసించారు. తన సేవ కాలంలో సహకరించిన సహచర సిబ్బందికి మల్లేశం కృతజ్ఞత లు తెలిపారు పోలీస్ స్టేషన్ తో ఉన్న అనుబంధం న్ని మర్చిపోలేనని పేర్కొన్నారు.

# గడ్డివాము దహనం

**చొప్పదండి,ప్రభాతవార్త:**



చొప్పదండిలోని బీఈడీ కళాశాల సమీపంలో నోముల కౌశిక్ రెడ్డి డైరీ ఫా మ్ శనివారం లో విద్యు త్ వైర్ తెగిపడి నిల్వ ఉన్న గడ్డి వాము దహనమైంది బాధితుడు గురు తెలిపిన వివరాల ప్రకారం పంట చేనుకు 500 మీటర్ల దూరంలో విద్యుత్ వైర్ తెగిపడి మంటలు చెలరేగి కౌశిక్ రెడ్డి డైరీ ఫామ్ లో ఉన్న 4వేల కట్టల గడ్డివాము అంటుకొని దహనమైంది విద్యుత్ అధికారులకు సమాచారం అందించిన ఏమాత్రం పట్టించుకోలేదని విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని , సుమారు నాలుగు నుంచి ఐదు లక్షల నష్టపరిహారం జరిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు

# అంజన్న దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు

**మల్యాల/ ప్రభాతవార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం శనివారం భక్తుల రద్దీ నెలకొంది, వేసవి సెలవులు ముగుస్తున్నందున వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తమ మొక్కులను చెల్లించుకునేందుకు తరలివచ్చారు, శనివారం వేకువ జాము నుండి కొండపైకి వాహనాలలో భక్తులు వచ్చి పుష్కరణలో ఆచరించి క్యూ లైన్లలో బారులు తీరారు, ఈ సందర్భంగా ఆలయంలో ఆంజనేయ స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు క్షేత్రపాలకుడైన బేతాళ స్వామి వారిని కూడా భక్తులు దర్శించుకున్నారు, సుమారు 30 వేలకు పైగానే భక్తులు ఆలయానికి కళ్ళు వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు, ఇదిలా ఉండగా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అంజన్న ఆలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు, కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్, ఏ ఎస్ ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు,

# వేములవాడ మున్సిపాలిటీలో 52 అజెండా అంశాలకు ఆమోదం

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం
పర్యావరణ పరిరక్షణతోపాటు కార్మికుల సంక్షేమానికి పెద్దపీట
మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
సుదీర్ఘంగా సాగిన మున్సిపల్ సాధారణ సమావేశం





**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో కీలకమైన నిర్ణయాలను పాలక వర్గం తీసుకుంది. వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పట్టణ ప్రగతిని దిశా నిర్దేశం చేసే విధంగా సుదీర్ఘంగా కొనసాగింది. పట్టణ ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న ప్రధాన ప్రజా సమస్యలు, అభివృద్ధికి అవసరమైన మౌళిక వసతుల కల్పన, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన పనులకు సంబంధించిన మొత్తం 52 ప్రాధాన్యత అంశాలను అజెండాలో పొందుపరిచారు. ఈ అజెండాపై మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారుల మధ్య కూలంకషంగా చర్చలు జరిగాయి. ఒక్కో అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అన్ని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పట్టణ ప్రజల భాగస్వామ్యాన్ని కోరుతూ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం అందరి దృష్టిని ఆకర్షించింది. పట్టణంలోని ఫంక్షన్ హాళ్లలో జరిగే శుభకార్యాల్లో ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసుల వినియోగం వల్ల భూగర్భ జలాలు, డ్రైనేజీ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటున్నాయని గుర్తించిన కౌన్సిల్, వాటిని పూర్తిగా నిషేధిస్తూ కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ నిషేధం పట్ల ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పాలక వర్గం పిలుపునిచ్చింది. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో ఎండనక, వాననక విధులు నిర్వర్తించే 203 మంది పారిశుద్ధ్య కార్మికుల శ్రమను, వారి ప్రాణాలకు ఉండే ముప్పును దృష్టిలో ఉంచుకొని, వారికి 5లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని సభ తీర్మానించింది. దీని ద్వారా కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని చైర్మన్ పుల్కం రాజు వివరించారు. పట్టణ ప్రధాన రహదారిపై ఉన్న కోనో కార్పస్ చెట్లు పర్యావరణానికి అంతగా మేలు చేయవని, పైగా ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నాయని గుర్తించిన కౌన్సిల్, వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించింది. ఆ స్థానాల్లో పర్యావరణానికి మేలు చేసే నీడనిచ్చే వృక్షాలను, అందమైన పూల మొక్కలను నాటాలని నిర్ణయించారు. గత పాలక వర్గం జెసిబి కొనుగోలు చేయడానికి తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తుత పాలక వర్గం రద్దు చేసింది. దీనికి బదులుగా, పట్టణంలోని ఇరుకైన వీధుల్లో చెత్త సేకరణను మరింత వేగవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణను మెరుగు పరిచే లక్ష్యంతో 4 కొత్త ట్రాలీ ఆటోలను కొనుగోలు చేయడానికి సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. పారిశుద్ధ్య నిర్వహణను పక్కాగా అమలు చేసేందుకు పట్టణంలో 500 సూచిక బోర్డులను ఏర్పాటు చేసి, ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా అవగాహన కల్పిస్తామని చైర్మన్ స్పష్టం చేశారు.

# ఘనంగా సిఐటియు 57వ ఆవిర్భావ దినోత్సవం

కార్మిక జెండాను ఆవిష్కరించిన యూనియన్ నాయకులు

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వేములవాడ మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటియు 57వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ రాష్ట్ర నాయకులు గుర్రం అశోక్ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1970లో ఆవిర్భవించిన సిఐటియు, దేశంలో అనేక రంగాల కార్మికుల హక్కులకై నిరంతరం పోరాటాలు చేస్తూ, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తూ ఎంతో మంది కార్మికులకు మేలు చేసిందని కొనియాడారు. అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటుతున్నా మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. నెల రోజుల వ్యవధిలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించి, కార్మికులందరినీ తక్షణమే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సరిపెల్లి నరేష్, ప్రధాన కార్యదర్శి దుబ్బల అజయ్, నాయకులు కీసర శ్రీనివాస్, కావాల సత్తయ్య, బొట్టు శీను, పిట్టల శంకర్, బొడ్డు శ్రీనివాస్, సుంకపాక పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.





# వీఏవోలను పర్మనెంట్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించాలి

**-అరుణోదయ కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షురాలు విమలక్క**
**-ఐకెపి వీఏవోల నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం**

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**



వేములవాడ మండలంలో పనిచేస్తున్న 40 మంది ఐకెపి, వీఏవో లను పర్మనెంట్ ఉద్యోగులుగా చేసి, వారికి కనీస గౌరవ వేతనంగా 20 వేల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర అరుణోదయ కళాకారుల సంఘం గౌరవాధ్యక్షురాలు విమలక్క డిమాండ్ చేశారు. వేములవాడ ఎమ్మార్వో కార్యాలయం ముందు గత 12 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న శిబిరాన్ని ఆమె సందర్శించి, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ, 20 సంవత్సరాలుగా చాలీచాలని వేతనంతో పనిచేస్తు, అధికారుల సూటిపోటి మాటలకు గురి అవుతున్నారని, కనీసం సెల్ ఫోన్ చార్జీలు కూడా ఇవ్వడం లేదన్నారు. అలాగే వీరితోపాటు రాష్ట్రంలో పనిచేసే వాళ్ళందరికి న్యాయం చేయాలని మంత్రి సీతక్కను కోరారు.

# ఓటు నమోదు పారదర్శకంగా చేయాలి

**ప్రభాత వార్త కోనరావుపేట:**

ఓటు నమోదు పారదర్శకంగా అర్హులైన వారికే నమోదు చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్ అన్నారు శనివారం మండల కేంద్రంలో సార్ బిఎల్ఎ టు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు. ఓటర్ జాబితాలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నా! వివిధ ప్రాంతాలలో నివసిస్తూ రెండు ప్రాంతాల్లో ఓటు హక్కును కలిగి ఉంటే సంబంధిత అధికారికి వివరించాలని చనిపోయిన వారిని ఓటర్ జాబితాలో ఉన్న తప్పులను అర్హులైన కొత్తవారిని కూడా జమ చేసే ప్రక్రియనే అదేవిధంగా భారత ఎన్నికల సంఘం తరపున పనిచేస్తున్న బి ఎల్ ఓకు ఓటు హక్కు కలిగి ఉన్న వారందరికీ ఉన్న సందేహాలు తీర్చే విధంగా పనిచేయాలని అనహులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అన్నారుఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మిరియాల కార్ బాలాజీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం, అజ్మీర్ తండా సర్పంచ్ జయరాం మండల ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి జలందర్, మండల ఉపాధ్యక్షులు చింతలపరశురాములు, సోషల్ మీడియా మండల కన్వీనర్ లంబ వేణు, సీనియర్ నాయకులు జింక వెంకటి,మోత్కుమోహన్, అబ్బసాని రాములు, పొన్నం మహేష్, కడల్ల వికాస్, బ్రహ్మచారి, పిల్లి వెంకటేష్ సుధాగోని సాయి కృష్ణ, బోయిని నరసయ్య, దుర్గ శంకర్, వినోద్ తదితరులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..



వేములవాడ వార్త

## రామన్నపేటలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**చందుర్తి / ప్రభాతవార్త:**



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు బీరాజు కనకరాజు ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు, కేకు కోసి జన్మదిన వేడుకలు జరిపారు, ఈ సందర్భంగా కనకరాజు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గతంలో రామన్నపేట గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు, వేములవాడ రాజన్న ఆశీస్సులతో మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో ఉంటు ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు, రానున్న రోజుల్లో ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలి

తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన..

**ప్రభాతవార్త కోనరావుపేట:**



ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షులు మిరియాల్ కార్ బాలాజీ అన్నారు శనివారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు ప్రభుత్వం రైతులను ఇబ్బంది చేస్తుందని కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు నత్తనడకన నిర్వహిస్తున్నారు వర్షాలు పడతాయని ప్రకటనలో వినిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదని కొనుగోలు జాప్యం చేస్తూ రైతులను ఇబ్బంది చేస్తున్నారని వెంటనే కొనుగోలు వేగవంతం చేయకపోతే కలెక్టర్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం,అజ్మీర్ తండా సర్పంచ్ జయరాం మండల ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి జలందర్, మండల ఉపాధ్యక్షులు చింతలపరశురాములు, సోషల్ మీడియా మండల కన్వీనర్ లంబ వేణు, సీనియర్ నాయకులు జింక వెంకటి,మోత్కుమోహన్, అబ్బసాని రాములు, పొన్నం మహేష్, కడల్ల వికాస్, బ్రహ్మచారి, పిల్లి వెంకటేష్ సుధాగోని సాయి కృష్ణ, బోయిని నరసయ్య, దుర్గ శంకర్, వినోద్ తదితరులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# బాసర ట్రిబుల్ ఐటీకి ఇద్దరు విద్యార్థులు ఎంపిక

**చందుర్తి / ప్రభాతవార్త**





నిర్మల్ జిల్లా బాసర ట్రిబుల్ ఐటీకి చందుర్తి మండలం మల్యాల జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపిక య్యారు, ఎల్లా చరణ్ పదవ తరగతిలో 566 మార్కులు సాధించారు, అలాగే పులి కీర్తన 563 మార్కులు సాధించడంతో బాసర ట్రిబుల్ ఐటీ కి ఎంపికయ్యారు, ప్రభుత్వ పాఠశాలలో చదివి భాసర ట్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# ఆడబిడ్డల కష్టాలు పట్టించుకోని మంత్రి శ్రీధర్‌బాబు

**33నెలలుగా మాతాశిశును ఎందుకు సందర్శించలేదు**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని ప్రభాతవార్త:**

పేదింటి ఆడబిడ్డల కాన్పు కష్టాలు పట్టించుకోక పోవటమే కాకుండా 33నెలలు దాటినా మంథని మాతా శిశు ఆసుపత్రి ని మంత్రి శ్రీధర్ బాబు సందర్శించలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు . మంథని పట్టణంలోని మాతా శిశు ఆస్పత్రిని భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి తో కలిసి అయన శనివారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలుగా మాతా శిశు ఆస్పత్రిని కనీసం పట్టించుకోకుండా ఈ ప్రాంత ఆడబిడ్డల కష్టాలను ఏ మాత్రం గమనించకుండా 33నెలల సమయాన్ని మంత్రి వృదా చేశారని అన్నారు. పరిపాలన అంటే మంత్రి కుటుంబానికి ఆస్తులు సంపాదించుకోవడం పదవులు పంచుకోవడం కాదన్నారు. మీకు ఓటు వేసిన ప్రజల కష్టాలు తీర్చడానికి దేశంలో ప్రజాస్వామ్యం హక్కునిచ్చిందని గుర్తెరుగాలన్నారు. మట్టి పనికైనా ఇంటోడు కావాలనే సామెత ఉందని, కానీ మనోడు కాకపోవడం మూలంగానే ఈనాడు మాతా శిశు ఆస్పత్రిని నిర్వీర్యం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత పెద్ద ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నా కానీ డాక్టర్లు లేరని, అసలు జిల్లా కలెక్టర్ ఏం చేస్తున్నారని, మంత్రికి అయితే అసలు సోయి లేదని ఎద్దేవా చేశారు. ఇంత పెద్ద పదవి వస్తే ఈ ప్రాంత ప్రజల ఓట్లతో వచ్చిందని గుర్తిస్తలేడన్నారు. మంథని గడ్డ మీద పుట్టిన రెండు లక్షల ముప్పావేల మందిలో మీ ఓటు శాతం ఎంత అని గ్రహించాలన్నారు. ఇప్పటికైనా ఈప్రాంత ప్రజలమీద ప్రేమ రాకపోవడాన్ని ఏ విధంగా ఆలోచన చేయాలన్నారు. ఈనాడు మేం మాట్లాడగానే ఈ మట్టిలో పుట్టిన మా బీసీ ఎస్సీ బిడ్లతో తిట్టిపిస్తాడని, వాళ్లకు జ్ఞానం రాకపోయినా మంత్రి కి జ్ఞానం రావాలన్నారు. మంథని మార్కెట్‌కు వస్తున్నా లారీలను పెట్టండని చెప్పితే లారీలు రావా అని ప్రశ్నించారు. ఎక్కడ కాంటాలు పెడుతుండ్లో, ఎక్కడ లారీ వస్తున్నయో మీరు తిరుగితే తెలుస్తాయి కదా అన్నారు. ఎక్కడైతే తాము తిరుగతమో అక్కడ మచ్చుకు తునకగా చూపిస్తున్నారే తప్ప పూర్తి స్తాయిలో పనులు చేయడం లేదన్నారు. ఇప్పటి వరకు మాతాశిశు ఆస్పత్రికి ఎందుకు సందర్శించలేదో సమాజానికి సమాధానం చెప్పాలన్నారు. డాక్టర్లు ఉంటుండ్లా లేరా అని తెలుసుకునే ఆలోచన ఎందుకు చేయడం లేదన్నారు.



మీరు తెలుసుకోక పోయినా మమ్మల్ని తిట్టే వాళ్లను పంపించాలన్నారు. మేము వాళ్ల బిడ్డల కోసమే ఆలోచన చేస్తున్నమని, ఒక్క డెలివరీ కోసం ప్రైవేటు ఆస్పత్రికి పోతే రెండు లక్షల వరకు ఖర్చు అవుతాయన్నారు. ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేస్తమని గొప్పలు చెప్తోందని, మంథని మాతా శిశు ఆసుపత్రిలో మహిళలకు డెలివరీలు చేసే దిక్కు లేదని ఆయన అన్నారు. ఇంత పెద్ద ఆస్పత్రి నిర్మించి అన్ని సౌకర్యాలతో మీకు అప్పగిస్తే మెయింటనెన్స్ చేసే తెలివిలేని మూర్ఖులని ఆయన ఎద్దేవా చేశారు. మీలా టూరిస్టుల్లా వచ్చి పోయే వాళ్లం కాదని, ఇక్కడ మాకు పేగు సంబంధం ఉందన్నారు. ఓడిపోయిన తర్వాత తాము ఇంట్ల పోయి పడుకోలేదని ప్రజల కోసమే పోరాటం చేస్తున్నామన్నారు. రెండోసారి మాతాశిశు ఆస్పత్రికి వచ్చామని, ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకోవాలన్నారు. ఇంత పెద్ద ఆస్పత్రిలో డాక్టర్లను నియమించలేని ఆ మంత్రి పదవి ఎందుకన్నారు. ప్రజలను అప్రమత్తం చేస్తం అనునిత్యం ప్రశ్నిస్తామని హెచ్చరించారు. అనునిత్యం ఇక్కడ మాట్లాడుతుంటే నా గొంతు నొక్కెయడానికి అనేక కుట్రలు చేస్తున్నారని, ఏ విధంగా అంతమొందించాలే, ఏ విధంగా కటకటాల వెనక్కి పంపించాలనే ఆలోచన చేస్తున్నారని అన్నారు. తుది శ్వాస ఉన్నంత వరకు నియోజకవర్గంలో 80శాతం పైబడి ఉన్న మా వర్గాల్లో చైతన్యం కోసం వాళ్ల ఆకలి తీర్చడం కోసం పోరాటం చేస్తూనే ఉంటానని అన్నారు. జిల్లా కలెక్టర్ సైతం మాతా శిశు ఆస్పత్రిపై స్పందించడం లేదని, ఎమ్మెల్యేల అడుగులకు మడుగులు ఒత్తడం, సంచులు మోయడం కాదని, ఆస్పత్రుల నిర్వహణపై దృష్టి పెట్టి డాక్టర్లను నియమించాలన్నారు. మాతా శిశు ఆస్పత్రిలో డాక్టర్‌లను నియమించకుంటే మహిళలతో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. అధికారంలో ఉన్నప్పుడు ఆస్పత్రి కట్టి చూపించామని, ప్రతిపక్షంలో ఉండి మీ మెడలు వంచడం కోసం పని చేస్తున్నామని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మంత్రి స్పందించి మాతా శిశును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఈ సందర్బంగా డిమాండ్ చేశారు.

# మంథని వార్త

## ప్రజా సేవలో నిరంతరం పరితపించే వ్యక్తి మంత్రి శ్రీధర్‌బాబు

**హరిపురం సర్పంచ్ మెంగని సమత తిరుపతి**

**ముత్తారం, ప్రభాతవార్త:**



ప్రజా సేవలో నిరంతరం పరితపించే వ్యక్తి ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అని హరిపురం సర్పంచ్ మెంగని సమత తిరుపతి అన్నారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ముత్తారం మండలం హరిపురం గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీల దాహార్తిని తీర్చే లక్ష్యంతో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెనవేన శ్రీనివాస్, వార్డు సభ్యులు చెనవేన సాయి కుమార్, బండారి రవీందర్, గసిగంటి సాగర్, గ్రామ యూత్ అధ్యక్షుడు కూస సంపత్, నాయకులు అనుమల రాజేందర్, అలువోజు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## మంథని అభివృద్ధి ప్రదాత మంత్రి శ్రీధర్‌బాబు

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య**

**ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు**



**ముత్తారం, ప్రభాతవార్త:** మంథని నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అని కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య కొనియాడారు. మంత్రి శ్రీధర్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ సమీపంలోని కోయ చెరువు అటవీ ప్రాంతంలో కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, కాంగ్రెస్ నాయకులు హాజరై భారీ కేక్ కట్, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 670 మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ మద్దెల వెంకట లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు ఉపేందర్, క్రిష్ణ, చారి, కొండాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, చంద్రమోళి, ప్రభాకర్ తదితరులున్నారు.

## ప్రమాదకరంగా మారిన వంతెన

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలం పారు పల్లి, పోతారం గ్రామాల సమీపంలో గల పెద్ద చెరువు వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జి ప్రమాద కరంగా మారింది. ఇటీవల ఈ బ్రిడ్జీ నిర్మాణం చేపట్టారు. అయితే బ్రిడ్జీ కింద పిల్లర్ వద్ద ఉన్న మట్టిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా తరలించారు. దీంతో అక్కడ ప్రమాదకరంగా మారిందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించిన మట్టి తరలించిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవడమే కాకుండా బ్రిడ్జీ వద్ద ప్రమాదకరంగా మారిన గుంతను మట్టితో పూడ్చాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

## కన్నాలలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన పురస్కరించుకొని శనివారం మండలంలోని కన్నాల గ్రామంలో లక్ష్మి ప్రసన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబు పేరుమీద పూజలు నిర్వహించి అర్చన చేయించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి మాజీ సర్పంచ్‌పోయిల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుకావటి సమ్మయ్య యాదవ్, మండల అధికార ప్రతినిధి తోకల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావటి సందీప్,రాఘవ రెడ్డి,వెంకట్ రెడ్డి,రమేష్ రెడ్డి, జగ్గారెడ్డి, పాపి రెడ్డి, బుదారపు సతీష్,దుబ్బ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుడుదుల రవి, ప్రజలు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియులో చేరిన ప్రైవేట్ సెక్యూరిటీ కార్మికులు



**రామగిరి ప్రభాతవార్త** రామగుండం ఆర్ జి త్రీ ఏరియాకు చెందిన ప్రవేట్ సెక్యూరిటీ కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణి కాల రీస్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ (ఐఎఫ్టి యు)లో శనివారం ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల కోసం యూనియన్ నిరంతరం పోరాడుతుందని, కార్మికు హక్కుల సాధన కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్మికులంతా ఐక్యంగా ఉంటూ సంఘం కార్యక్రమాలకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.రమేష్, వి. కుమారస్వామి, ఎల్. వినోద్, ఏ. సంజీవ్, జి.రవి, కే ప్రభాకర్, ఏ. సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**నాగేపల్లి గ్రామంలో మెగా రక్తదాన శిబిరం**

**రామగిరి ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు శనివారం రామగిరి మండలంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాగేపల్లి గ్రామంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 29 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయగా వీరికి ప్రశంసా పత్రాలను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ చేతుల మీదుగా అందజేసి వారి సేవలను అభినందించారు. నాగేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో రక్తదాతలకు పులిహోర పంపిణీ చేశారు. రక్తదాన శిబిరానికి మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి, మాజీ సర్పంచ్ లు తీగల సమ్మయ్య, బాబురావు గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, సర్పంచ్‌లు వనం రామ్‌చందర్‌రావు, కొండవేన దివ్య సుధాకర్, రొడ్డ మోనిక కుమార్, పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య ఇల్లందుల సంజీవ్, తో పాటు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో .. వెళ్ళి ఆధార్ అతెంటికేషన్

### ప్రముఖుల సూచన మేరకుసేవలందించిన పంచాయతీ కార్యదర్శి

బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ప్రభుత్వం ద్వారా పింఛన్ పొందుతూ ఆధార్ అతెంటికేషన్ కోసం రాలేని స్థితిలో ఉన్న దివ్యాంగులను, వృద్ధులను పలువురు ప్రముఖులు గుర్తించారు. వారి అతెంటికేషన్ సకాలంలో కాకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని గ్రహించారు.గ్రామ ప్రముఖులు నక్క రాజయ్య, చుక్క గంగారెడ్డి, జంగ శ్రీనివాస్, పోగుల తిరుపతి లతో పాటు వార్డ్ సభ్యులు బెజ్జారపు రాజు, దూడ పోచరాజు తదితరులు గ్రామంలో ఉన్న దివ్యాంగులను, కురువృద్ధులను ప్రత్యేకంగా గుర్తించారు.బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిఇంటింటికీ వెళ్ళి వాళ్లందరికీ ఆధార్ అతెంటికేషన్ చేయాల్సిందిగా కోరారు. ప్రముఖుల కోరిక మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్బర్ తన విధి నిర్వాహణ బాధ్యతలను సక్రమంగా చేపడుతూనే వారి సూచనల మేరకు ప్రజల వద్దకే వెళ్లి సేవలు అందించారు. వీధుల్లో తిరుగుతూ గ్రామ పంచాయతీ వరకు రాలేని స్థితిలో ఉన్న దివ్యాంగులను, కురు వృద్ధులను గుర్తించి వారికి ఆధార్



అతెంటికేషన్ ఫోటోలు, వేలిముద్రలు తీసుకొని వాటి ద్వారా పింఛన్ దారుల లైఫ్ సర్టిఫికెట్ ధృవీకరణ ప్రక్రియను పంచాయతీ కార్యదర్శి అక్బర్ తో పూర్తి చేయించారు. అలాగే ఆయా ప్రాంతాలలో గల మామూలు పెన్షన్ దారులకు కూడా ఆధార్ అతెంటికేషన్ సేవలు అందింప జేశారు. భగ భగ మండుతున్న ఎండలను కూడా లెక్క చేయకుండా శనివారం మిట్ట మధ్యాహ్నం వారు ఇంటింటికి తిరిగి సేవలు అందించడం పట్ల బుగ్గారం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారి సేవలను కొనియాడుతూ అభినందనలు కూడా తెలియజేస్తున్నారు. వీరితో పాటు సిబ్బంది దూడ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్‌లో గొల్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

గొల్లపల్లి, ప్రభాతవార్త:




ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్ సెషన్‌లో గొల్లపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని కళ్లెం అనన్య ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది.మాక్ పార్లమెంట్‌లో తన ప్రతిభ, నాయకత్వ లక్షణాలు, విశ్లేషణాత్మక నైపుణ్యాలను ప్రదర్శించిన అనన్య, జూన్ 2న నిర్వాహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం.ఈ సందర్భంగా విద్యార్థిని అనన్యను, ఆమెకు మార్గదర్శకత్వం వహించిన గైడ్ టీచర్ అమనగంటి సతీష్ కుమార్ (పీజీటీ - కామర్స్)ను గొల్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుంకరి రవి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## బిట్టుపల్లిలో శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని బిట్టుపల్లి గ్రామంలో సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజాప్రతినిధులు, యువకులు, పార్టీ నాయకులు గ్రామస్థులు కలిసి కేక్ కట్ చేసి శ్రీధర్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ప్రజాసేవలు, అభివృద్ధి కార్యక్రమాలను కొనియాడుతూ పలువురు నాయకులు ప్రసంగించారు.సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ మాట్లాడుతూ, శ్రీధర్ బాబు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని, ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసారు. ఉపాధి హామీ కూలిలకు హమాలీ కూలిలకు మజ్జిక పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీధర్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతుడి కుటుంబానికి బీమా చెక్కు పంపిణి

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి మండలం రాజారం గ్రామానికి చెందిన జెల్ల సత్తయ్య గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మరణించగా గాయత్రి బ్యాంకులో తన సేవింగ్ ఖాతా పై బీమా సౌకర్యం ఉండడంతో రూ. 1 లక్ష విలువ చెక్కును స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి గాయత్రి బ్యాంకులో మేనేజర్ ఒజ్జల మోహన్, ఎస్సై మహేష్ లతో కలిసి శనివారం మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులు నూతనంగా సేవింగ్ ఖాతా తీసుకునే సమయంలో ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్యాంక్ సిబ్బంది వెంకటేష్ తదితరులున్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సై మహమ్మద్ రహూఫ్‌కు ఆత్మీయ వీడ్కోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పోలీస్ శాఖలో సుమారు 37 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించి, ప్రస్తుతం జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఏఎస్సై మహమ్మద్ రహూఫ్ ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగం అనేది కేవలం విధి నిర్వహణ మాత్రమే కాకుండా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే బాధ్యత అని, ఆ బాధ్యతను మహమ్మద్ రహూఫ్ గారు విజయవంతంగా నిర్వర్తించారని ఎస్పీ గారు తెలిపారు.విధి నిర్వహణలో ఆయన చూపిన క్రమశిక్షణ, నిబద్ధత యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు .ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, జీవితంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం అని పేర్కొన్న ఎస్పీ గారు, ఇకపై కుటుంబ సభ్యులతో మరింత సమయం గడుపుతూ ఆరోగ్యవంతమైన, ఆనందభరితమైన జీవితం గడపాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సైదులు ,సిబ్బంది పాల్గొని మహమ్మద్ రహూఫ్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.





# ధర్మపురి వార్త

## విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులుగా రమేష్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



విశ్వహిందూ పరిషత్ గొల్లపల్లి మండల అధ్యక్షులుగా ఎనగందుల రమేష్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్, జిల్లా కార్యదర్శి కస్తూరి రాజన్న తెలిపారు.గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయం ఆవరణలో నిర్వహించిన విశ్వహిందూ పరిషత్ మండల సమావేశంలో జిల్లా కమిటీ సూచనల మేరకు రమేష్‌ను మండల అధ్యక్షులుగా ప్రకటించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో విశ్వహిందూ పరిషత్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు.నూతన అధ్యక్షుడు ఎనగందుల రమేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండల వ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకండ అధ్యక్షులు శాతాల లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి గంగాధర మధుసూదన్, గోరక్ష మండల అధ్యక్షులు జంగిలి సత్యం, వి హెచ్ పి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి, ఇబ్రహీం నగర్ అంగన్వాడి సెక్టార్ల పరిధిలోని గొల్లపల్లి, వెంగళాపూర్ గ్రామాల్లో"అమ్మ మాట - అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల నుంచి పాఠశాలకు వెళ్లే చిన్నారులకు సీడీపీఓ వీరలక్ష్మి సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటల ద్వారా విద్యను అందిస్తూ, పిల్లలకు అవసరమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి వారి శారీరక, మానసిక వికాసానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు జ్యోతి, జానకి, టీచర్లు చెన్నాడి హరిప్రియ, భోజనపు అనంతలక్ష్మి, బోండ్ల పద్మ, కనుకుట్ల జలజ, జనుప జమున, నక్క విజయ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట,జీలగ విత్తనాలతో భూసారం పెరుగుతుంది

ధర్మపురి,ప్రభాతవార్త:

పచ్చిరొట్ట,జీలగ విత్తనాలతో భూసారం పెరుగుతుందని ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ధర్మపురి సహకార సంఘంలో శనివారం రైతులకు పచ్చిరొట్ట, జీలగ, జనుము విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సాగులో మోతాదుకు మించి ఎరువులను వాడకూడదని,వ్యవసాయ శాఖ అధికారుల సూచనతో వ్యవసాయం సాగు చేయాలని సూచించారు.ఇట్టి విత్తనాల కోసం రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీలు వెంట తెచ్చుకొని సహకార సంఘంలో సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈవో అయ్యోరి రాజేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం చుట్టూ మళ్లీ రాజకీయ వేడి

- రైతుల కోసం ప్రాజెక్టును వెంటనే పునరుద్ధరించాలి
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో లక్ష కోట్ల ప్రాజెక్టు నిలిచిపోయిందన్న బండారు దత్తాత్రేయ

గోదావరిఖని, ప్రభాత వార్త:



తెలంగాణ రాజకీయాల్లో మరోసారి కాళేశ్వరం ప్రాజెక్టు కేంద్రబిందువుగా మారుతోంది. ఒకప్పుడు రాష్ట్ర అభివృద్ధికి ప్రతీకగా, దేశంలోనే అతిపెద్ద ఎత్తిపోతల సాగునీటి పథకాలలో ఒకటిగా ప్రచారం పొందిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం సాంకేతిక సమస్యలు, రాజకీయ ఆరోపణలు, భవిష్యత్ వినియోగంపై చర్చల మధ్య నిలిచిపోయిన పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో హర్యానా మాజీ గవర్నర్, బీజేపీ సీనియర్ నాయకుడు బండారు దత్తాత్రేయ చేసిన వ్యాఖ్యలు కొత్త రాజకీయ చర్చకు తెరలేపాయి. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో శనివారం మీడియాతో మాట్లాడిన దత్తాత్రేయ, లక్ష కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును సాంకేతిక కారణాల పేరుతో నిరుపయోగంగా మార్చడం సమంజసం కాదన్నారు. ప్రాజెక్టులో తలెత్తిన లోపాలను సరిదిద్దడం ప్రభుత్వ బాధ్యతేనని, వాటిని కారణంగా చూపి ప్రాజెక్టును పూర్తిగా పక్కనపెట్టడం రైతు ప్రయోజనాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సాగునీటి విస్తరణకు కాళేశ్వరం ప్రాజెక్టు కీలక పాత్ర పోషించిందని దత్తాత్రేయ గుర్తు చేశారు. గోదావరి జలాలను ఎత్తిపోసి ఎండబారిన ప్రాంతాలకు అందించాలన్న లక్ష్యంతో రూపొందిన ఈ ప్రాజెక్టు వల్ల లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం కలిగిందన్నారు. అలాంటి ప్రాజెక్టు ప్రస్తుతం పరిమిత వినియోగానికే పరిమితమవడం రైతాంగానికి ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం, ప్రాజెక్టు నిర్మాణం తెలంగాణకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చింది. అయితే అదే గుర్తింపు గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందనే రాజకీయ కారణాలతో ప్రస్తుత ప్రభుత్వం ప్రాజెక్టుపై చురుకైన వైఖరి ప్రదర్శించడం లేదన్న సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం అంశం ఇప్పుడు కేవలం సాంకేతిక సమస్యలకే పరిమితం కాకుండా రాజకీయ వివాదంగా మారిందని పరిశీలకులు భావిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల నేపథ్యంలో రైతుల అసలు సమస్యలు పక్కకు వెళ్లిపోతున్నాయని దత్తాత్రేయ అభిప్రాయపడ్డారు. రాజకీయ విభేదాల కారణంగా సాగునీటి అవసరాలు ప్రభావితమవడం రాష్ట్రానికి మంచిది కాదన్నారు. అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీల్లో తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అవసరమైన సాంకేతిక అధ్యయనాలు పూర్తి చేసి, మరమ్మత్తులు చేపట్టి, ప్రాజెక్టును మళ్లీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం వేల కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేసిన తర్వాత వాటిని నిరుపయోగంగా వదిలేయడం ఆర్థిక నష్టమే కాకుండా పర్యావరణపరమైన సమస్యలకు కూడా దారితీయవచ్చని దత్తాత్రేయ హెచ్చరించారు. బ్యారేజీలు, రిజర్వాయర్ల నిర్వహణలో నిరక్ష్యం వహిస్తే పరిసర ప్రాంతాల భూగర్భ జలాలపై, పర్యావరణ సమతుల్యతపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు సాగునీటి రంగానికి కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని దత్తాత్రేయ సూచించారు. గత రెండున్నరేళ్లలో నీటి లభ్యత తగ్గడంతో వ్యవసాయ రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరం ప్రాజెక్టును తాగునీరు, సాగునీటి అవసరాల కోసం తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. బండారు దత్తాత్రేయ వ్యాఖ్యలు రాజకీయ విమర్శలుగానే కాకుండా రైతు ప్రయోజనాల కోణంలో కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో కాళేశ్వరం అంశం మళ్లీ చర్చనీయాంశంగా మారుతున్న తరుణంలో, ప్రాజెక్టు భవిష్యత్తుపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఇప్పుడు రైతాంగంతో పాటు రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తికర అంశంగా మారింది.

# విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదు

### రామగుండం పోలీస్ కమిషనరేట్ సీపీ అంబర్ కిషోర్ ఝూ

ఎద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని రామగుండం పోలీస్ కమిషనరేట్ సీపీ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు, వారెంట్ల అమలుతో పాటు పోలీస్ సిబ్బంది పనితీరుపై సమగ్ర సమీక్ష జరిపారు. ఇప్పటివరకు నమోదైన కేసులు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. దర్యాప్తులో ఆలస్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కమిషనరేట్ పరిధిలో నమోదవుతున్న కేసుల దర్యాప్తులో ఎలాంటి రాజీ పడకుండా పారదర్శకతకు, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 2025 సంవత్సరానికి ముందు నమోదై పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ కేసులను వేగంగా పరిష్కరించాలన్నారు. మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో విచారణ, అరెస్టులు, సాక్ష్యాల సేకరణలో ఎలాంటి నిరక్ష్యం వహించకూడదని తెలిపారు. ప్రాపర్టీ, బాడీలీ అఫెన్స్ కేసుల దర్యాప్తును పారదర్శకంగా, చట్టబద్ధంగా నిర్వహించాలన్నారు. గ్రేవ్ కేసుల పురోగతిని డీసీపీలు, అదనపు డీసీపీలు వారానికి 1 సారి సమీక్షించాలని ఆదేశించారు. ఆర్థిక నేరాల కేసుల్లో చట్టప్రకారం నిందితుల ఆస్తులను జప్తు చేసే చర్యలు తీసుకోవాలన్నారు. కిడ్నాపింగ్, మిస్సింగ్ కేసుల్లో బాధితులను



గుర్తించడంలో ఆలస్యం కాకూడదని, ఇది ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని దెబ్బతీస్తుందన్నారు. ఎన్‌డీపీఎస్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలను న్యాయస్థానం అనుమతితో త్వరగా నిర్వీర్యం చేయాలన్నారు. సైబర్ క్రైమ్, ఎన్‌డీపీఎస్ కేసుల్లో ఇతర రాష్ట్రాల నేరస్థులను పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించి, కన్విక్షన్ శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాల్లో భాగంగా అక్రమ ఇసుక రవాణా, గుడుంబా తయారీ, పేకాట తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, అదనపు డీసీపీ అడ్మిన్ కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఎసఐలు పాల్గొన్నారు.

## నీతి, నిజాయితీగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించండి

### రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) శ్రీ సి.వి. ఆనంద్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర డిజిపిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం నిర్వహించిన ఈ తొలి సమీక్షా సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవల అందజేత, పోలీసు శాఖ పనితీరు మెరుగుదల వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ వీడియో సమావేశంలో జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ



అశోక్ కుమార్ ఐపీఎస్ జిల్లా పోలీసు కార్యాలయం నుండి పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ అధికారులు తమ తమ కార్యాలయాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్ ఐపీఎస్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ విధులను అత్యంత నీతి, నిజాయితీ, పారదర్శకతతో నిర్వహించాలని సూచించారు.

# వార్త ఎఫెక్ట్....టెండర్లు రద్దు..!

- 71 పనులు ఆపిన అధికారులు
- వార్త వరుస కథనాలతో కదిలిన యంత్రాంగం
- యూఐడిఎఫ్ టెండర్లపై కీలక నిర్ణయం

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:







కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో యూఐడిఎఫ్ (అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్) నిధులతో చేపట్టబోయే రూ.50 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్ల వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. టెండర్ల ప్రక్రియలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు, సింగిల్ బిడ్‌లపై వ్యక్తమైన అనుమానాల నేపథ్యంలో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తం 87 పనులకు టెండర్ నోటిఫికేషన్ అధికారులు విడుదల చేశారు. కానీ అందులో 71 పనులకు సింగిల్ బిడ్ టెండర్లు రాగా, ఒక జీరో బిడ్ టెండర్ లను రద్దు చేసినట్టు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది.

### సింగిల్ బిడ్‌లపై అభ్యంతరాలు

యూఐడిఎఫ్ నిధులతో చేపట్టబోయే పనులకు ఇటీవల టెండర్లు పిలిచిన విషయం తెలిసిందే. అయితే అధిక సంఖ్యలో పనులకు ఒక్క కాంట్రాక్టర్ మాత్రమే బిడ్ వేయడం చర్చనీయాంశంగా మారింది. పోటీ లేకుండా టెండర్లు ఖరారు చేస్తే ప్రభుత్వానికి నష్టం జరిగే అవకాశాలు ఉంటాయని, పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో సింగిల్ బిడ్ టెండర్లపై అధికారులు పునఃసమీక్ష చేపట్టినట్టు సమాచారం. మొత్తం టెండర్లలో 71 పనులకు ఒక్కో బిడ్ మాత్రమే వచ్చినట్టు తెలిసింది. మరో పనికి ఎలాంటి బిడ్ రాలేదని సమాచారం. దీంతో 72 టెండర్లను నిలిపివేస్తూ అధికారులు శనివారం నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. త్వరలోనే ఈ పనులకు తిరిగి టెండర్లు పిలిచే అవకాశాలు ఉన్నాయని కార్పొరేషన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

### పోటీ ఉన్న టెండర్లకు గ్రీన్ సిగ్నల్

ఒకటికి పైగా బిడ్లు వచ్చిన టెండర్లను మాత్రం యథావిధిగా కొనసాగించే దిశగా అధికారులు అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. పోటీ ఉన్న చోట ప్రభుత్వానికి అనుకూలమైన ధరలు లభించే అవకాశం ఉండటంతో అలాంటి టెండర్లపై అభ్యంతరాలు వ్యక్తం కాలేదని చర్చా జరుగుతుంది. దీంతో మల్టిపుల్ బిడ్‌లు వచ్చిన పనులకు కేటాయింపు ప్రక్రియ కొనసాగనున్నట్లు తెలుస్తోంది. టెండర్ల వ్యవహారంపై గత కొంతకాలంగా వస్తున్న ఆరోపణలు, కాంట్రాక్టర్లలో నెలకొన్న అసంతృప్తి, పారదర్శకతపై వ్యక్తమైన సందేహాలు చర్చకు దారితీశాయి. ఈ అంశాలపై వార్త జాతీయ తెలుగు దినపత్రిక లో వెలువడిన వరుస కథనాల నేపథ్యంలో సంబంధిత అధికారులు పరిస్థితిని సమీక్షి ంచినట్టు సమాచారం. టెండర్ల ప్రక్రియపై వచ్చిన విమర్శలు మరింత ముదరకముందే సింగిల్ బిడ్‌లను రద్దు చేసే నిర్ణయం తీసుకున్నారని సమాచారం.

### మళ్లీ టెండర్లు పిలుస్తారా..?

రద్దు చేసిన పనులకు తిరిగి టెండర్లు పిలిస్తే మరింత పోటీ ఏర్పడే అవకాశం ఉందని కాంట్రాక్టర్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఎక్కువ మంది పాల్గొంటే పారదర్శకత పెరగడంతో పాటు ప్రభుత్వ నిధుల వినియోగం కూడా సమర్థవంతంగా ఉంటుందని అంటున్నారు. మరోవైపు రద్దు చేసిన టెండర్లపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. సింగిల్ బిడ్ టెండర్ల రద్దు వెనుక ఉన్న కారణాలు, తదుపరి చర్యలపై నగరపాలక సంస్థ నుంచి అధికారిక వివరణ రావాల్సి ఉంది. యూఐడిఎఫ్ నిధులతో చేపట్టబోయే పనుల భవిష్యత్తు, రీటెండర్ ప్రక్రియ, పనుల ప్రారంభంపై కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజల్లో ఆసక్తి నెలకొంది. టెండర్ల రద్దు జరిగాయా లేదా అనే విషయమై పూర్తి వివరణ కోరేందుకు మున్సిపల్ అధికారులను ఫోన్ లో సంప్రదించే ప్రయత్నం చేయగా స్పందించలేదు.

## ఐసిడిఎస్ అధికారుల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ మెట్ పల్లి ప్రాజెక్టులో 2008 నుండి 2025 వరకు గర్భిణీ స్త్రీల,పసిపిల్లల సొమ్మును కాజేసి రికార్డులే మాయం చేసిన ఐసిడిఎస్ అధికారుల పై శాఖ పరమైన చర్యలు తీసుకొని వెంటనే విజిలెన్స్ ద్వారా విచారణ చేపట్టాలని బేకుమల్ల సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెట్ పల్లి ఐసిడిఎస్ అధికారులు 2008 నుండి 2025 వరకు సమాచార హక్కు చట్టం2005 ప్రకారం సమాచారం అడిగితే నాకు కావలసిన రికార్డులను తనిఖీ చేసుకోమని చెప్పగా నేను అడిగిన రికార్డులే లేవు ఇట్టి రికార్డు కావాలని అడుగుతే రికార్డు లేవని ఆ రికార్డులు కాలిపోయాయని మౌఖికంగా యూ డి సి, సి డి పి ఓ లు నిర్లక్ష్యమైన సమాధానం చెప్పారని ఆరోపించారు. ఈ విషయం పై సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ ని కోరగా ఐసిడిఎస్ అధికారులను ఆయనకు కావలసిన సమాచారాన్ని ఇవ్వండని ఆదేశించడం జరిగినది. 2008 నుంచి 2025 వరకు ఆఫీసులో ఉన్న రికార్డులను తనిఖీ చేయగా రికార్డులలో అనేక తప్పులు జరిగినవని గర్భిణీ స్త్రీలకు, పసిపిల్లలకు అందించాల్సిన బాలామృతం, కోడిగుడ్లు, పప్పులు, బియ్యం, నూనెలు అనేకమైనటువంటి రికార్డులో అవినీతి జరిగినట్లు కనపడ్డాయని ఆరోపించారు. రికార్డులపై సంతకాలు పెట్టకుండానే బిల్లులు కాజేసి ఒక్కొక్క బిల్లును మళ్లీమళ్లీ చేసుకుంటూ అనేక రకాలుగా అవినీతి కి పాల్పడ్డ వారిపై ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు. అయినప్పటికీ నాకు కావలసిన రికార్డులు లేవు ఆ రికార్డులు కావాలని అడుగుతే నీవు అడిగిన రికార్డులు మా దగ్గర లేవని అధికారులు అస్పష్టంగా సమాధానం చెప్పడం జరిగిందని, అట్టి రికార్డులు లేకపోవడానికి అనేక అనుమానాలు తావిస్తుందని దీనితోపాటు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ అన్ని రికార్డులు చూసిందు అని తప్పుడు సమాచారాన్ని ఇచ్చినటువంటి అధికారుల పైన సమాచార హక్కు చట్టం ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సమాచార కమిషనర్ ను కోరుతున్నామన్నారు. ఐసిడిఎస్ మెట్పల్లి ప్రాజెక్టులోనీ రికార్డులు మాయమైనట్లు అనేకమైన అనుమానాలు కనబడుతున్నాయని, వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని గర్భిణీ స్త్రీల, పసిపిల్లల సొమ్మును కాజేసి రికార్డులే మాయం చేసిన ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది పైన చట్టరీత్యా చర్యలు తీసుకొని మాయమైన ఆ రికార్డుల పైన వెంటనే విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఓటరు జాబితా ప్రక్షాళనకు సహకరించాలి..



మేడిపల్లి, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ మేడిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ బిఎల్ఓ2 లతో సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటర్ లిస్ట్ ప్రక్షాళన కార్యక్రమంపై భారతీయ జనతా పార్టీ మేడిపల్లి మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాలలో అంగన్‌వాడీ టీచర్లు నిర్వహిస్తున్న ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ముంజ శ్రీనివాస్, కరీంనగర్ పార్లమెంట్ కోకన్వీనర్ క్యాతం దశరథ్ రెడ్డి, దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ లక్ష్మీపతి, గుండ్లపల్లి గ్రామ సర్పంచ్ శ్రావణి రవికుమార్, మాజీ సర్పంచ్ తౌటి తిరుపతి రెడ్డి, బత్తుల రమేష్, భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోస్కి మధు, మండల నాయకులు హనుమాడ్లు, ఉపాధ్యక్షులు ఆదె రమేష్, హన్మంత్ చారి, మండల నాయకులు దాసరి రఘు, గణేష్, బూత్ అధ్యక్షులు బోయిని రఘు, నరేందర్, అల్లే రాజేష్, సత్యనారాయణ, గంగాధర్, వార్డ్ మెంబర్లు మెట్టు ప్రకాష్, ఉరుమడ్ల మహేష్, రాజు, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చెయ్యాలి

యాదగిరిగుట్ట మే 30, (ప్రభాత వార్త ):

మండలంలోని రైతుల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఐలయ్య అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట పట్టణం నుంచి తుర్కపల్లి వరకు సైకిల్ యాత్రను చేశారు. జూన్ 2వ తేదీన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఉంటే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మల్లాపూర్, దత్తాయి పల్లి, వెంకటాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.

## ఆటోను ఢీకొన్న డీసీఎం -ప్రయాణికులకు గాయాలు

మల్యాల /ప్రభాతవార్త



కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల మండల పరిధిలోగల సూర్య కాలేజీ సమీపంలో శనివారం ఉదయం ఆటో డీసీఎం వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు మహిళలకు గాయాలయ్యాయి, కాగా ఈ సంఘటనలో గాయపడ్డ మహిళలను 108 అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు

## అంగన్వాడి చిన్నారులకు సర్టిఫికెట్ల అందజేత



మల్యాల/ ప్రభాతవార్త

మహిళా వారోత్సవాల సందర్భంగా మల్యాల మండలం మద్దుట్ల లో శనివారం అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా మూడు నుండి 6 ఏళ్లలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరుతూ గ్రామంలో తల్లులతో కలిసి ర్యాలీ నిర్వహించారు, అనంతరం అంగన్వాడీ కేంద్రాలలో చేరి ఐదేళ్ల వయసు నిండిన చిన్నారులకు సర్టిఫికెట్లను అందజేశారు, కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శారద, అంగన్వాడి టీచర్లు స్వరూపరాణి, జలజ, లక్ష్మీ, రేణుక, అనురాధ పాల్గొన్నారు,

## అమ్మ మాట అంగన్వాడీబాట

భీమారం, ప్రభాతవార్త :



ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం ఐ సి డీ ఎస్ ప్రాజెక్ట్ జగిత్యాల భీమారం సెక్టార్ పరిధిలో భీమారం గ్రామంలో అంగన్వాడీ టీచర్ల తో సూపర్వైజర్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 36 సంవత్సరాల పిల్లల వివరాలు నమోదు చేసుకొని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, సెక్టార్ టీచర్స్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన సర్పంచ్ గడ్డం సుజా

భీమదేవరపల్లి:మే 30 (ప్రభాత వార్త)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ గడ్డం సుజాత క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కూలీలు చేస్తున్న పనులను పర్యవేక్షించి,వారికి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం సుజాత మాట్లాడుతూ ఎండల తీవ్రత విపరీతంగా పెరిగిపోయిందని,కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉదయాన్నే పనులకు హాజరు కావాలని సూచించారు.ఎండ దెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పని ప్రదేశంలో అవసరమైన నీడ,తాగునీటి సదుపాయాలను కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు.కూలీలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది,గ్రామ కూలీలు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులకు నిధుల మంజూరు

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలంలో ఓబులాపూర్, రాంపూర్, నూక పల్లి, మానాల ,ముత్యంపేట ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు ప్రభుత్వం అనుమతి లభించిందని ఈ మేరకు ఆయా పాఠశాలలో విద్యార్థులను ఆకర్షించే విధంగా గాదులలో రంగురంగుల బొమ్మలు, ఫర్నిచర్ ఆట వస్తువులు, ఇతర సౌకర్యాలను కల్పించేందుకుగాను ఒక్కో పాఠశాలకు రూ, లక్ష 70 వేల చొప్పున నిధులు మంజూరు అయ్యాయని మండల విద్యాధికారి జయసింహారావు తెలిపారు,

## డి 86 కాలువ బ్రిడ్జి కి మోక్షం



చొప్పదండి,ప్రభాతవార్త:

పట్టణం లో తోగురుమమిడికుంట కు వెళ్ళే ప్రధాన రహదారి పై డి 86 కాలువ పై ఉన్న ప్రధాన బ్రిడ్జి శిథిలావస్థకు చేరడం తో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకు పోవడంతో ప్రతిపాదనలు 85 లక్షలకు పంపగా, పెండింగ్ లో ఫైనాన్స్ సెక్రటరీ వద్ద ఉండడం తో శనివారం చొప్పదండి మండల పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి నేతృత్వం లో చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టె సునీత అశోక్, పిట్టల వెంకటేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి లు హైదరాబాద్ లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి సచివాలయం లో ఫైనాన్స్ సెక్రటరీ ని కలిశారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేకంగా ఫైనాన్స్ సెక్రటరీ తో మాట్లాడి సంబంధించిన బ్రిడ్జి నిర్మాణం పనులకు సంబంధించిన 85 లక్షల వర్క్ అనుమతిని వారం రోజుల్లో వచ్చేందుకు కావలసిన ఏర్పాట్లు ను పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చొప్పదండి పట్టణ ప్రజల పక్షాన మున్సిపల్ పాలక వర్గం కృతజ్ఞతలు తెలిపారు.

## కొండగట్టులో అమ్మ మాట అంగన్వాడి బాట

మల్యాల/ప్రభాతవా



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మహిళా వారోత్సవాల సందర్భంగా శనివారం మల్యాల మండలంలోని కొండగట్టులో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ పవిత్ర మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలని అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పాలని ఆటపాటలతో కూడిన విద్యను అంగన్వాడీలో అందిస్తున్నట్లు తెలిపారు, కార్యక్రమంలో ముత్యంపేట, కొండగట్టు అంగన్వాడీ టీచర్లు శోభ గంగ పద్మ శారద మమత పాల్గొన్నారు,

## ఉద్యానవన అధికారి రోహిత్ బదిలీ

చొప్పదండి,ప్రభాతవార్త:

మండల ఉద్యానవన అధికారి గా విధులు నిర్వహించిన చింతల రోహిత్ బదిలీ అయ్యారు. రోహిత్ కు కరీంనగర్ జిల్లా ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ మేనేజర్ గా పదోన్నతి రావటం తో తప్పని సరిగా విధుల రీత్యా బదిలీ పై శనివారం చొప్పదండి నుండి రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా విధుల రీత్యా సహకరించిన రైతులకు, పత్రిక మిత్రులకు కృతజ్ఞతలు రోహిత్ తెలిపారు.

# నర్సక్కపేటలో పేదలకు ఉచిత బియ్యం పంపిణి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని నర్సక్కపేట గ్రామంలో సర్పంచ్ శంకరమ్మ నిరుపేదలకు శనివారం 10 కేజీల బియ్యం అందించారు.ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాటు నిరుపేదలకు ప్రతి నెల అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలోమాజి సర్పంచ్ ముత్యం తిరుపతి,నిరటీ మధు,నీరటి వెంకటేష్,బద్దం తిరుపతి రెడ్డి,బోల్ల మల్లారెడ్డి, అన్నడి ఎల్లారెడ్డి,బద్దం సత్తిరెడ్డి, బెంద్రం సత్యనారాయణ,దూది శ్రీనివాస్,చందు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శనివారం నాయకులు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కేకు కట్ చేశారు.పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ప్రసాద్,నాయకులు భూంపల్లి రాఘవ రెడ్డి, అంతగిరి బాలపోచయ్య,పసుల వెంకన్న,వినయ్ కుమార్,మచ్చ రాజేశం,వీరే శం,రజినీకాంత్,నారాయణ,యాదగిరి గౌడ్,పోతరాజు పర్శరాములు,జ్యోతి,ఒగ్గు రమేష్,రేగుల కార్తీక్,జమాల్,యువజనకాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రోజు సంతోష్,కిషోర్,రాజేందర్ రెడ్డి,బ్నద్ద హన్మంత రెడ్డి,బాల్ రెడ్డి,బంగారి ఆంజనేయులు పాల్గొన్నారు.

# రహదారి పనుల పూర్తికి ఎమ్మెల్యేకు వినతి



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

పి ఎం జి ఎస్ వై పథకం కింద ఇల్లంతకుంట నుండి తంగళ్లపల్లి వరకు మంజూరి ఐన రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయించాలని వెల్జి పూర్ గ్రామస్తులు శనివారం స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వినతిపత్రం అందించారు.హైదరాబాద్ లో ఉన్న ఎమ్మెల్యే ను కలిసి విన్నవించారు.వెల్జీపూర్ నుండి రహీంఖాన్ పేట వరకు పాత రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో,మళ్లీ అధికారులు అంచనాలు సవరించి అనుమతుల కోసం తిరిగి పంపారు.కానీ 2022 సంవత్సరం నుండి అనుమతులు రాకపోవడంతో మధ్యలో నిలిచిపోయిన రహదారి పనులను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ,విషయాన్ని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి,రహదారి పనులు పునఃప్రారంభం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెల్జీపూరం గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్,మాజీ సర్పంచ్ గుండ వెంకన్న,నాయకులు కంకణాల రాంప్రసాద్,బొజ్జ శ్రీనివాస్,గండికోట సురేష్ ఉన్నారు.

# ఉన్నత చదువులు అభ్యసించాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ప్రతి విద్యార్థిని ఉన్నత చదువులు అభ్యసించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల లో స్నేహ సేఫ్టీ, న్యూట్రిషన్, ఎంపవర్ మెంట్ అండ్ హెల్త్ ఫర్ అడో లేస్సెంట్ సంఘాల సభ్యుల ద్వారా మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6 వ తేదీన 99 రోజుల కార్యాచరణ ప్రకటించారని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి తాము ఎక్కడి నుంచి వచ్చినా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు కలెక్టర్లు, ఎస్పీలు, ఇస్రో, నాసా శాస్త్రవేత్తలుగా, డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రొఫెసర్లుగా విధులు నిర్వర్తిస్తున్నారని గుర్తు చేశారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, పుస్తకాలకు దగ్గరగా ఉండాలని సూచించారు. అనుకున్న ఉద్యోగాలు, రంగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు షేర్ చేయవద్దని తెలిపారు. పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రోటీన్, విటమిన్స్ ఎక్కువ తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఆర్థిక విషయాలపై అవగాహన పొందాలని, బ్యాంక్ అకౌంట్ తీయడం, ఆర్థిక నిర్వహణపై నేర్చుకోవాలని సూచించారు. స్నేహ సభ్యులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే



జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.షి టీమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలిమహిళలు, యువతులు, బాలికలు షి టీమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ మహేష్ బి గితే పిలుపు నిచ్చారు. స్కూల్, కాలేజ్, పని చేసే చోట మహిళలు, విద్యార్థినులు ఏమైనా ఇబ్బందులు ఎదురుకుంటే షి టీమ్ నంబర్ 87126 56425 నంబర్లో సంప్రదించాలని సూచించారు. అమ్మకు అక్షరమాల కింద చదువు నేర్చుకున్న వారిని సన్మానించారు. మాక్ పార్లమెంట్ లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి నగదు, షీల్డ్ అందించి.. అభినందించారు.ఈ సందర్భంగా స్నేహ సంఘాల విద్యార్థులు అధికార పార్టీ. ప్రతిపక్ష పార్టీగా ఏర్పడి స్పీకర్ సమక్షంలో పలు అంశాలపై చర్చించారు. బాల్య వివాహాల నిర్మూలన, బాలికల హక్కులు, విద్య, వివిధ సామాజిక అంశాలపై సుదీర్ఘ చర్చ చేశారు. అందరికీ ఆయా అంశాలపై అవగాహన వచ్చేలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి రజిత, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



సిరిసిల్లపట్టణంలో గత కొన్ని రోజుల నుండి అనేక అక్రమ నిర్మాణాలపై రోడ్డు కబ్జాలపై నాలాల కబ్జాలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం ఆరోపించారు. ఈ సందర్భంగా దశరథం మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో బడా బాబులు ఎన్ని అక్రమాలు చేస్తున్న వాటిపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా అధికారులు బడా నాయకుల కనుసన్నలలో మెదులుతూ ఫిర్యాదులను పెడచెవిన పెడుతున్నారన్నారు. రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకుని జి ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మాణం చేసి కమర్షియల్ హాస్పిటల్ నడుపుతున్నారని, పార్కింగ్ స్థలం లేకుండా ఫైర్ ఎన్ఓసీలు లు లేకుండా ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా హాస్పిటల్ నిర్వహిస్తున్నారని అన్నారు. కాలనీవాసులకు ఇబ్బందులు కలుగుతుంది అని ఎన్ని మార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఇలాంటివి సిరిసిల్లలో అనేకము ఉన్న వాటిపై ఫిర్యాదు చేసిన బడా రాజకీయ నాయకుల అండతో అక్రమ నిర్మాణాలు అక్రమ వ్యాపారాలు యదేచ్ఛగా నాలా కబ్జాలు రోడ్డు కబ్జాలు కొనసాగిస్తూ ఉన్నారని ఆరోపించినారు . ఈ కార్యక్రమంలో నాయకులు సలేంద్రి ఎల్లయ్య గుజ్జ దేవదాస్ ప్రసాద్ లచ్చున్న ఆకన సత్తయ్యలు పాల్గొన్నారు

# క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుంది..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఉప సర్పంచ్ అసాని శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన టీకేపీఎల్ సీజన్1 క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ముగిసింది. టోర్నమెంట్‌లో తంగళ్లపల్లి రామ్‌నగర్ జట్టు విజేతగా నిలవగా,పాత బస్తీ జట్టు రన్నరప్‌గా నిలిచింది.ఈ విజేతలకు ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి తన సొంత ఖర్చులతో బహుమతులను అందజేయగా విజేతలు,రన్నరప్ జట్లకు ట్రోఫీలు నగదు బహుమతులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోనీ),సర్పంచ్ మోర లక్ష్మిరాజం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు బండి జగన్,బిఆర్ఎస్ నాయకులు నవీన్ రెడ్డి,అనిల్ తదితరులు అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణిస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో ప్రతిభ వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు,యువకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# అసిస్టెంట్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఖీమా నాయక్ పదవి విరమణ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 17వ పోలీస్ బెటాలియన్‌లో సుదీర్ఘ కాలం పాటు నిర్విరామంగా సేవలందించిన అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ భూక్య ఖీమా నాయక్ ఏ ఆర్ ఎస్ ఐ 107 పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు . . ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఖీమా నాయక్ దంపతులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కమాండెంట్ సురేష్ మాట్లాడుతూ ఖీమా నాయక్ తన సుదీర్ఘ సర్వీసులో చూపిన అంకితభావం, క్రమశిక్షణ తోటి సిబ్బందికి ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలను పెంచడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, నిష్కళంకమైన సేవలతో ఉన్నతాధికారుల నుండి ఎన్నో ఉత్తమ అవార్డులు, రివార్డులు, సొంతం చేసుకున్నారని ప్రశంసించారు. పదవీ విరమణ తర్వాత ఆయన తన కుటుంబంతో పాటు శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడపాలని కమాండెంట్ ఆకాంక్షించారు.

# గంజాయి విక్రయిస్తే చర్యలు తప్పవు

ఎస్ ఐ సిరిసిల్ల అశోక్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములో గంజాయి అమ్మిన, సేవించిన చట్ట రీత్యా కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ ఐ అశోక్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ మహేష్ బాబాసాహెబ్ గితే ఆదేశాల మేరకు మండల కేంద్రంలో పలు కిరాణా,పాన్ షాపుల్లోశనివారం విస్తృత తనిఖీలు చేపట్టారు.నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు.ముఖ్యంగా గ్రామీణ యువత చెడు వ్యాసనాలకు బానిస కాకూడదని కోరారు.వాటి వల్ల కుటుంబాలు వీధిన పాలు అవుతాయని సూచించారు.కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్,గంగరాజు ఉన్నారు.

# గంభీరావుపేట ఎస్సైగా శ్రీకాంత్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట ఎస్సైగా సిహెచ్ శ్రీకాంత్ రానున్నారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన అనిల్ కుమార్ ను సిరిసిల్ల సిసిఎస్ కు బదిలీ చేశారు. సిరిసిల్ల టౌన్ ఎస్ఐ గా పనిచేస్తున్న శ్రీకాంత్ ఇక్కడ ఛార్జ్ తీసుకోనున్నారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే శనివారం ఎస్సైల బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రభుత్వ బడులే ఉత్తమ బడులు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలములోని చికోఢ్ ముస్తాబాథ్,నామపుర్,గూడెం,వెంకట్రావు పల్లె, గ్రామాలలో వున్న ప్రాథమిక పాఠశాలలకు 20262027 విద్యా సంవత్సరానికి గాను ఎల్ కేజీ,యుకేజి తరగతులను నిర్వహించుటకు విద్యాశాఖ అనుమతులను మంజూరు చేసిందని మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి శనివారం తెలిపారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ 3 నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించి ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం, అల్పాహారం,బుక్ లు,యూనిఫామ్స్,రీడింగ్ చైర్ లు,ఆట వస్తువులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

## మండల అధికారుల సమన్వయ లోపం.. రెండు గ్రామాల ప్రజలకు శాపం..

మానకొండూర్,ప్రభాతవార్త:

మానకొండూరు మండలంలోని వెల్ది, లక్షీ మ్రపూర్ గ్రామాల ప్రధాన రహదారిపై మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షం, ఈదురుగాలి బీభత్సవానికి విద్యుత్ స్తంభాలు, భారీ చెట్లు విరిగి నేలమట్టమైన విషయం తెలిసిందే. నాలుగు రోజులుగా ప్రధాన రహదారిపై రాకపోకలు, విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆర్ అండ్ బి అధికారులు, ట్రాన్స్కొ అధికారులు సమన్వయ లోపంతో ఒకరిపై మరొకరు శాడీలు చెప్పుకుంటూ నిరక్ష ్యంగా వ్యవహా రించడం ప్రజలకు శాపంగా మారింది. స్థానిక ప్రజలు అధికారులకు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న పట్టించుకున్న దాఖలాలు లేవు. ఐదు రోజులు గడుపుతున్న ఆర్ అండ్ బి అధికారులు క్షేత్రస్థాయిలోకి వచ్చి చూసిన దాఖలాలు లేవని, నాలుగు రోజులుగా మీటింగ్ ల పేర్లతో సమాధానం చెప్పుకుంటూ దాటవేస్తున్నారని పలు గ్రామాల అధికారుల పనితీరుపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పట్ల, ఉద్యోగ విధుల పట్ల నిరక్ష ్యంగా వ్యవహరించే మండలాధికారుల పై శాఖ పరమైన చర్యలను జిల్లా అధికారులు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు మండలంలో ఉన్నారా.. ఉంటే ప్రజా సమస్యలపై పరిష్కార కోసం క్షేత్రస్థాయిలోకి రానప్పుడు వారు ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే అని విమర్శలు వినిపిస్తున్నాయి.

## యువకుడి నిజాయితీకి హ్యాట్సాఫ్:

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన గడ మల్ల నవీన్ అనే యువకుడు మండల కేంద్రంలోని ఓ రైస్ మిల్లులో గుమస్తాగా పనిచేస్తున్నాడు. రైస్ మిల్ కు వెళ్తుండగా కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై నగదు కలిగిన బ్యాగు రోడ్డుపై దొరకగా దొరికిన బ్యాగును పోలీసులకు అప్పగించాడు. బ్యాగులో రు. 9700 నగదు, విలువ కలిగిన ఇతర వస్తువులు అందులోనే ఉన్నాయి. బ్యాగును పోగొట్టుకున్న బాధితుడు కరీంనగర్ పట్టణం చైతన్యపురి కి చెందిన చింతల భువనేష్ కు పోలీసులు బ్యాగు నగదును అప్పగించారు. దీంతో యువకుడు నవీన్ నిజాయితీకి పలువురు అభినందిస్తున్నారు.

## చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి

అంగన్వాడి పిల్లలకు యూనిఫాంల పంపిణీలో
సర్పంచ్ దివ్య సుధాకర్



ర్యామగిరి ప్రభాతవార్త

చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కొండవేన దివ్యా సుధాకర్ అన్నారు.శనివారంరామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో చిన్నారులకు స్కూల్ యూనిఫాంలను ఆమె పంపిణీ చేశారు .ఈ సందర్భంగా సర్పంచ్ దివ్య మాట్లాడుతూ చిన్నారుల విద్యాభివృద్ధికి మరియు వారి సంక్షేమం కోసంగ్రామపంచాయతీ ఎల్లప్పుడు కృషి చేస్తుందని అంగన్వాడి దశ నుంచే పిల్లల్లో క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో యూనిఫామ్ లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అంగన్వాడి పిల్లలకు యూనిఫాంలను అందజేసి వారి విద్యాభివృద్ధికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాసం సతీష్ , అంగన్వాడి సూపర్వైజర్ రజిత,అంగన్వాడి టీచర్లు భద్రవు

## వరి కొయ్య కాలు కాల్చడం పర్యావరణానికి ముప్పు

వరి కొయ్య కాలు కాల్చితే జరిమానా తప్పదు
మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్

రామగిరి ప్రభాతవార్త



వరి కొయ్యకాలును కాల్చడం ద్వారా పర్యావరణానికి ముప్పని, వరి కొయ్య కాలు కాల్చితే జరిమానా తప్పదని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ అన్నారు. శనివారం రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో, గ్రామ సర్పంచులు, కార్యదర్శులు కు వరి కొయ్యకాలు కాల్చివేత ద్వారా జరిగే అనర్ధాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమం ,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ మాట్లాడుతూ వరిలో కొయ్య కాలు కాల్చడం ద్వారా పర్యావరణానికి ఇబ్బంది కలగడమే కాకుండా భూమిలో మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోవడం జరుగుతుందని మరియు ఎలక్ట్రిక్ వైర్లు స్టార్టర్లు కాలిపోయే ప్రమాదం ఉందని తెలిపారు.రైతులు వరి కొయ్య కాలు ను కాల్చకుండా భూమిని కల్టివేటర్ తో చదును చేసి తరువాత నీరు పెట్టి సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా వేస్టు డికంపోజర్ వాడడం ద్వారా 15 రోజుల్లో వరి కొయ్య కాలు మురిగి ,సేంద్రియ పదార్థంగా మారి ,భూమికి అధిక సేంద్రియ కర్బనాన్ని అందించే అవకాశం ఉందని తెలిపారు .అదేవిధంగా వరి కొయ్య కాలు కాల్చడం ద్వారా ఐదు వేల నుండి 25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. తాసిల్దార్ సుమన్, ఎంపీడీవో శైలజ రాణి మాట్లాడుతూ వరి కొయ్య కాలు కాల్చకుండా,కొయ్య కాలును మురగబెట్టి, రైతులు సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించాలని తెలిపారు వరి కొయ్య కాలు కాల్చడం ద్వారా నిప్పు అంటుకొని గ్రామాలు తగలబడే అవకాశం ఉంది కాబట్టి రైతుల ఎవరూ ఆ విధంగా చేయకూడదని తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచులు కూడా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి, రైతులు కొయ్యకాలు నిప్పు పెట్టకుండా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ స్వామి, ఏ ఈ ఓ లు, నవీన్, అరవింద్, మోనిక, గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో కనీస మద్దతు ధర చట్టాన్ని చేయాలి

గార్ల,మే30,ప్రభాతవార్త:

డాక్టర్ స్వామినాథన్ సిఫారసుల మేరకు వ్యవసాయ పంటలకు మద్దతు ధర కల్పిస్తామని హామి ఇచ్చి ఇప్పుడు అరకొర ధరలను ప్రకటిస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఏఐకేఎంఎస్ నాయకులు ముండ్ల రంగారావు, గౌని మల్లేశ్‌లు విమర్శించారు. ఎస్‌కేఎం పిలుపు మేరకు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మద్దివంచ గ్రామంలో మద్దతు ధర జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేవన్నారు. కనీస మద్దతు ధరలు ప్రకటించి ప్రైవేట్ వ్యాపారుల ఇష్టాఇష్టాలకు ప్రభుత్వం వదిలివేస్తుందన్నారు. తక్షణమే పార్లమెంట్‌లో కనీస మద్దతు ధర చట్టాన్ని చేసి రైతులు పండించిన అన్ని పంటలను మద్దతు ధరలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విదేశాల నుండి దిగుమతి చేసుకునే వ్యవసాయ ఉత్పత్తులను ఆపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబురావు, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, బోలేశా, మౌలానా, శ్రీను, ఐలయ్య, రోశయ్య, మల్లేశ్, ఎం.మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మంథనిలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

మంథని ప్రభాతవార్త :



ఐటీ మంత్రి మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం మంథని పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు పేరుతో అర్చనలు చేశారు. అనంతరం మంథని అంబేద్కర్ చౌరస్తా లో బానసంచాలు కాల్చి, భారీ కేక్ కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు, సిబ్బందికి పండ్ల పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంథని మున్సిపాలిటీలో భారీ కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం మంథని బస్టాండ్ లో ప్రయాణికులకు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు ఎండలు మండిపోతున్న వేళ ప్రజలకు, ప్రయాణికులకు ఊరట కలిగించేందుకు సేవా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న ఆధ్వర్యంలో మార్కెట్లో కేక్ కట్ చేసి, రైతులకు స్వీట్లు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంథని మండలం లోని గాజులపల్లి గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, మంథని మున్సిపాలిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, మాజీ ఎంపీపీ కొండ శంకర్, ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, మాజీ ఏఎంసి చైర్మన్ అజీమ్ ఖాన్, కౌన్సిలర్లు లైసెట్టి రజిత, ఎరుకల స్రవంతి రమేష్ తో పాటు ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలో ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే బాటసారులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, సర్పంచ్‌లు గడ్డం రాజేశం, రాపల్లి రాజయ్య, కాంగ్రెస్ నాయకులు చారి, దుండె రాజేందర్, తూటి రఫీ, కోల విజయ్ గౌడ్, చంద్రమోళి గౌడ్, బుచ్చం రావు, కొండాల్ రెడ్డి, తాటిపాముల శంకర్‌తోపాటు పలువురు మహిళలు, తదితరులున్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పోక్సో కేసులో నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష పడింది. బసంతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసు విచారణ పూర్తి చేసిన ఫాస్ట్ ట్రాక్ అండ్ పోక్సో కోర్టు తీర్పును వెలువరించింది. గోదావరిఖని సంజయ్ నగర్ ప్రాంతానికి చెందిన రామంచ కుమార్ అలియాస్ సూర్య కుమార్ గత మూడు సంవత్సరాల కాలంగా ఒక మైనర్ బాలికతో ఫోన్లో మాట్లాడుతూ ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి నమ్మించాడు. వివాహం చేసుకుంటానని బాలికను నమ్మించిన సూర్య కుమార్, ఒకరోజు ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి బాలికను కారులో ఎక్కించుకుని తీసుకువెళ్లాడు. వేములవాడ, కొండగట్టు, హనుమకొండ, హైదరాబాద్ లలోని వివిధ లాడ్జిలకు బాలికను తీసుకువెళ్లి, అక్కడ బెదిరించి శారీరకంగా అనుభవించాడు. ఆ తర్వాత బాలిక పెళ్లి చేసుకోమని అడగగా నిరాకరించి, ఒకవేళ మళ్ళీ ఫోన్ చేస్తే చంపేస్తానని బెదిరించి, గోదావరిఖని బస్టాండ్ సమీపంలో బాలికను వదిలేసి వెళ్లిపోయాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో తేదీ 29.09.2021 రోజున అప్పటి బసంతనగర్ ఎస్ ఐ ఎ.మహేందర్ కేసు నమోదు చేయగా, అప్పటి పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్ నేర దర్యాప్తు ప్రారంభించి, నిందితుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. అనంతరం కేసు దర్యాప్తును పూర్తి చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు.పెద్దపల్లి ఫాస్ట్ ట్రాక్ అండ్ పోక్సో కోర్టులో జరిగిన విచారణలో జడ్జి కె. స్వరూప రాణి ఇరువురి వాదనలను విని, నేరస్తుడు చేసిన నేరం రుజువు కావడంతో ఈ తీర్పును వెలువరించారు. నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 2,000 రూపాయల జరిమానాను కూడా విధిస్తున్నట్లు కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొంకెన రవీందర్ కీలకమైన సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి, సమర్థవంతమైన వాదనలతో నేరాన్ని నిరూపించడంలో ముఖ్య పాత్ర పోషించారు. రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పర్యవేక్షణలో జరిగిన ఈ కేసులో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ గజ్జి కృష్ణ సాక్షులను కోర్టుకు తీసుకురావడంలో పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఈ దర్యాప్తు ప్రక్రియలో సిఐ కె. ప్రవీణ్ కుమార్, బసంతనగర్ ఎసఐ ఎస్. శ్రీధర్, కోర్టు కానిస్టేబుల్ జి. మల్లేష్, సి ఎం ఎస్ హెచ్సి పి. కోటేశ్వర రావు ఎంతో కృషి చేశారు. నేరస్తుడికి శిక్ష పడటంలో వీరు అందించిన సహకారంపై రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందనలు తెలిపారు.

## పాలిసెట్ ధ్రువపత్రాల పరిశీలనకు విద్యార్థుల రద్దీ

గోదావరిఖని ,ప్రభాతవార్త:



స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో పాలీసెట్-2026 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమం కొనసాగుతోందని కళాశాల ప్రిన్సిపల్, పాలీసెట్ హెల్ప్లైన్ సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఇనుగాల మనోహర్ తెలిపారు. పాలీసెట్ కౌన్సెలింగ్లో భాగంగా అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనను అధికారులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యే విద్యార్థులు పాలీసెట్ ర్యాంక్ కార్డు, హాల్ టికెట్, పదో తరగతి మెమో, నాలుగో తరగతి నుంచి పదో తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, జనవరి 1, 2026 తర్వాత జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, పదో తరగతి టీసీ, ఆధార్ కార్డు, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల ఒరిజినల్ ప్రతులతో పాటు జిరాక్స్ కాపీలను తీసుకురావాలని సూచించారు. శనివారం నిర్వహించిన కౌన్సెలింగ్ కార్యక్రమంలో మొత్తం 130 మంది విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థులు తమకు కేటాయించిన లాగిన్ ఐడీల ద్వారా వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో వెరిఫికేషన్ అధికారులు డాక్టర్ వై. ప్రసాద్, శ్యామ్ కుమార్, జ్యోతి, సావిత్రి, రఘుపతి పాల్గొన్నారు. పాలీసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు

## హౌస్ లిస్టింగ్ సర్వేకు ప్రజలు పూర్తి సహకారం అందించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జనాభా గణన2027లో భాగంగా నిర్వహిస్తున్న హౌస్ లిస్టింగ్ సర్వేకు ప్రజలు పూర్తి సహకారం అందించి ఎన్యూమరేటర్లకు వాస్తవ సమాచారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన హౌస్ లిస్టింగ్ సర్వేలో పాల్గొని ఎన్యూమరేటర్కు అవసరమైన వివరాలను అందజేశారు.

## కార్మిక చట్టాల రద్దుకు ఐక్య పోరాటాలే మార్గం

కనీస వేతనం 26,000 అమలు చేయాలి

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్

ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కార్మిక చట్టాల రద్దుకు ఐక్య పోరాటాలే మార్గం అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ పేర్కొన్నారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ విప్లవాత్మక నినాదాల మధ్య సంఘం సిఐటియు జండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకుతున్న ప్రస్తుత తరుణంలో, కార్మికులందరికీ కనీస వేతనం 26,000 అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. జిల్లాలోని ఆశా, అంగన్వాడీ మరియు మధ్యాహ్న భోజన కార్మికులను తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి సామాజిక భద్రత కల్పించాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలోని పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగులకే 75 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో పెట్టుబడిదారీ విధానాలకు, కార్మిక హక్కులను కాలరాసే ప్రభుత్వాలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా మరిన్ని ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని, ఈ పోరాటాలలో కార్మికులు, కష్టజీవులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని సీపెల్లి రవీందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే.అశోక్, ఎం.శ్రవణ్, జంగపల్లి నరేష్, ఎండి.ముస్తఫా, వెన్న నాగరాజు, రాజశేఖర్, ఓదెలు, కొండయ్య, దేవేందర్, సతీష్ పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా బాల్య వివాహాల రహిత జిల్లాగా ప్రకటన

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనతో పాటు మహిళా సాధికారత, అక్షరాస్యత పెంపు కోసం చేపట్టిన కార్యక్రమాలు విశేష ఫలితాలను సాధించాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్నేహ కిశోర బాలికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మాక్ పార్లమెంట్లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ప్రజలతో చర్చించి, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని విధానాలను రూపొందించడమే ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనమని అన్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు లేకుండా బలవంతంగా తీసుకువచ్చే మార్పులు ఎక్కువ కాలం నిలవవని పేర్కొన్నారు. మాక్ పార్లమెంట్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని మహిళా సంఘాలలో చదువు రాని మహిళలను ఉల్లాస్ కార్యక్రమం కింద నమోదు చేసి, 5 వేల మంది వాలంటీర్ల సహకారంతో అక్షరాస్యత బోధించడం జరిగిందన్నారు. మార్చి నెలలో నిర్వహించిన పరీక్షలకు 34,620 మంది మహిళలు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జిల్లాకు గర్వకారణమని తెలిపారు. రాబోయే జూలై నెలలో మిగిలిన 35 వేల మంది మహిళలకు కూడా పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, వాలంటీర్లు, మహిళా సంఘాల సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పెద్దపల్లి జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, 14 మండలాల పరిధిలోని 263 గ్రామ పంచాయతీలలో ఎక్కడా బాల్య వివాహాలు జరగడం లేదని ధృవీకరిస్తూ పెద్దపల్లి జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా ప్రకటించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలు, వేధింపులు, వివక్షను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళల భద్రత, గౌరవ పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, స్నేహ కిశోర బాలికల సంఘం సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువతీ యువకులకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పెద్దపల్లి జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా యువతకు ఉపాధి మార్గాలను సుగమం చేసేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కింద ప్రధానంగా ఐటీఈఎస్, లాజిస్టిక్స్, టెలికాం, వ్యవసాయం గృహోపకరణ, దుస్తుల తయారీ, అందం, సంరక్షణ, టూరిజం, హాస్పిటాలిటీ, ఆటోమేటివ్, ఎల్రక్టానిక్స్, హెల్త్ కేర్ ,వంటి రంగాలలో నైపుణ్యాలను అందించడం జరుగుతుంది. శిక్షణ అనంతరం అర్హులైన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని, పెద్దపల్లి జిల్లాకు చెందిన ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు కోసం కరీంనగర్లోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించవచ్చు అని పూర్తి వివరాల కోసం 9441174822 నంబరు నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## జూన్ 7 లోపు ఓపెన్ స్కూల్ రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జూన్ 7 లోపు ఓపెన్ స్కూల్ ఫలితాల పై ఆసక్తిగల అభ్యర్థులు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి శారద శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. ఏప్రిల్ 20 నుంచి 27 వరకు నిర్వహించిన తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పదవ తరగతి, ఇంటర్ పరీక్షల లో పెద్దపెల్లి జిల్లా నుంచి పదవ తరగతికి 991 మంది అభ్యర్థులు హాజరుకాగా 840 మంది అభ్యర్థులు (84.75!!) ఉత్తీర్ణులు కావడం జరిగిందని, ఇంటర్ పరీక్షలకు 1584 మధ్య అభ్యర్థులు హాజరు కాగా 1084(68.43) మంది అభ్యర్థులు ఉత్తీర్ణులు కావడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు ఎవరైనా జవాబు పత్రాలను రీకౌంటింగ్ చేయించుకోవాలనుకుంటే ప్రతి సబ్జెక్టుకు ఇంటర్ విద్యార్థులు 400 రూపాయలు పదవ తరగతి విద్యార్థులు 350 చొప్పున చెల్లించాలని, రీ వెరిఫికేషన్ చేయించాలంటే ప్రతి సబ్జెక్టుకు ఇంటర్ పదవ తరగతి విద్యార్థులు 1200 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని ఆసక్తిగల అభ్యర్థులు జూన్ 2 నుంచి జూన్ 7 లోపు రుసుము చెల్లించి వెబ్సైట్ లేదా మీ సేవ ద్వారా రీకౌంటింగ్, రివాల్యుయేషన్కు దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చందుర్తిలో సిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



చందుర్తి / ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో సిపిఎల్ సీజన్ క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామ సర్పంచి పులి సత్తయ్య గౌడ్ శనివారం ప్రారంభించారు, ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ వేసవిలో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలన్నారు, చందుర్తి మండల కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లి క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేస్తామన్నారు, యువత క్రీడల్లో రాణించాలని అప్పుడే అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు, ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోట్టే ప్రభాకర్ నాయకులు మార్త సత్తయ్య,చిర్రం తిరుపతి,రాకేష్, లింగాల మల్లయ్య యువకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.